హైదరాబాదు ఎడిషన్ 304945.

DERABAD EDITION

ఉదయం *

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

హైదరాబాదు
మంగళ వారం
24-2-1976

THE ANDHRA PATRIKA
Regd. H/HD-231

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 62
సంచిక : 319
పుటలు : 4
వెల : 25 పైసలు

పుస్తకం ఉచితం!!!

దైవస్వరూపుడైన ఏసుక్రీస్తు జీవితచరిత్ర తెలిపే 'జీవమార్గం' అనే పుస్తకం ఉచితంగా మీకు కావాలనుకుంటే మీ చిరునామా తెలుపండి. మీకు పోస్టు ఖర్చుకూడా లేకుండా ఆ అందమైన పుస్తకం మీకు ఉచితంగా పంపబడుతుంది.

ఎస్. జాన్ డేవిడ్, పోస్టు బాక్సు- 12,
చిలకలూరిపేట, గుంటూరు జిల్లా. A.M.G.

విక్రమ మల్టీకలర్ A.P.P.S.C Examination GROUP IV
PRASAD, M.A. GUPTA, M.A. (Lit)
460 పేజీలు Rs 9-90
విక్రమ పబ్లిషర్స్ P.BNO-27 MARKET
ORDERS SEND BY M.O OR BANK

మార్చి ఆఖరుకు రాష్ట్రంలో ప్రతి గ్రామానికి ప్రతి రోజూ ఉత్తరాల బట్వాడా సౌకర్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 23: ఈ ఏడాది మార్చి 31వ తేదీ నాటికి, ఆంధ్రప్రదేశ్‌లో అన్ని గ్రామాలకు ప్రతిదినమూ ఉత్తరాల బట్వాడా సౌకర్యం లభిస్తుంది. కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి డాక్టర్ ఎస్. డి. శర్మ నేటి మధ్యాహ్నం ఇక్కడ పత్రికా విలేకులతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1236 గ్రామాలకు డెయిలీ మెయిల్ సర్వీస్ సౌకర్యంలేదని ఆయన అన్నారు. మార్చి 31వ తేదీకి ఆంధ్రప్రదేశ్‌లో అన్ని గ్రామాలకు ఈ సౌకర్యం లభిస్తుందని ఆయన అన్నారు.

దేశంలో ప్రస్తుతం 58. 5 శాతం గ్రామాలకు రోజు ఉత్తరాల బట్వాడాసౌకర్యం వుందని, మార్చి 31వ తేదీకి మొత్తం 80 శాతం గ్రామాలకు ఈ సౌకర్యం విస్తరించబడుతుందని డాక్టర్ శర్మ చెప్పారు. ఈకార్యక్రమం వల్ల అదనపు సిబ్బంది నియామకం గాని, అదనపు ఖర్చుగాని లేవని, ఈ విస్తరణ కార్యక్రమం సిబ్బంది సామర్థ్యానికి నిదర్శనమని ఆయన చెప్పారు.

టెలిఫోన్ సౌకర్యాలు

మార్చి 10వ తేదీ నాటికి ప్రపంచంలో మొదటి టెలిఫోన్ వచ్చి నూరేళ్లు నిండుతాయని, ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో మరో 1500 కొత్త టెలిఫోన్ లైనులు వేస్తున్నట్లు డాక్టర్ శర్మ వెల్లడించారు. ఇందులో 1200 కొత్త లైనులు శ్రీ హరి కోటలోను, 100 విజయవాడ లోనూ 100 వీరాల, మహబూబ్ నగర్‌లోను వేస్తున్నట్లు ఆయన తెల్పారు.

ఖమ్మం—హైదరాబాద్ ఖమ్మం—విజయవాడల మధ్య టెలిఫోన్‌లలో నోడెల్ సర్వీసు ఏర్పాటు చేయబడుతుందని ఆయన పేర్కొన్నారు.

అంతేగాక మార్చి 31వ తేదీలోగా రాష్ట్రంలో మరో 1400 అదనపు టెలిఫోన్ లైనులు వేయబడుతాయని ఆయన తెల్పారు. ఇందులో 1000 లైన్లు గుంటూరు లోను, 300 లైనులు విజయవాడ లోను, 100 లైనులు విశాఖపట్నం లోను వేస్తారు.

300 లైనులు గల హైదరాబాద్ టెలెక్స్ కేంద్రం కూడా ఈ సమయంలోనే పని చేయడం ప్రారంభమవుతుందని డాక్టర్ శర్మ వివరించారు.

అలాగే మార్చి 31వ తేదీలోగా నర్సరావుపేట— గుంటూరు, ప్రొద్దుటూరు—కడప, నల్గొండ—సికింద్రాబాద్, హైదరాబాద్—కలకత్తాల మధ్యనాడిలే టెలిఫోన్ సర్వీస్ ప్రవేశ పెడుతున్నట్లు డాక్టర్‌శర్మ తెలియజేశారు.

ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా, హైదరాబాద్ నగరంలోని దోమల్ గూడాలో యీ 22 న ఏర్పాటు చెయబడిన స్కూట్లు, గైడ్ల సమావేశంలో ప్రసంగించారు.

చెరకు రైతులకు సహాయ సంస్థలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 23 : చెరకు రైతులతో సహకరించి సహాయం చేసే కొన్ని సంస్థలను వివిధ రాష్ట్రాలలో ఏర్పాటు చెయ్యనున్నట్టు కేంద్ర వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ షానవాజుఖాన్ ఇక్కడ దక్షిణభారత చెరకు రైతుల మహాసభలో ప్రకటించారు.

ఈ సంస్థలు చెరకు ఉత్పత్తి రేటును పరిశీలించి కేంద్రానికి రిపోర్టులు సమర్పిస్తాయని, ఈ రిపోర్టుల ద్వారా ధర నిర్ణయంపై కేంద్రం ఒక అభిప్రాయానికి వస్తుందని, అందువేత చెరకు ఉత్పత్తి దాన్ని నిరుత్సాహపడవలసిన భయం లేదని, ఆయన అభయం ఇచ్చారు.

'వినియోగదారుకు చక్కెర ధర అందుబాటులో వుండాలని, ఉత్పత్తిదారుకు నష్టం రాకూడదనే వుద్దేశంతో టారిఫ్ కమీషన్ ప్రభుత్వానికి ఒక ధర సూచించింది. వరి, గోధుమ మొదలైన ధాన్యాలకు సంవత్సరానికి ఒకసారి ధరను నిర్ణయించడం జరుగుతుంది. అలాగే చెరకు కూడా ఏడాదికోసారి ధర నిర్ణయించే విధానం అమలులో వున్నది. ఇది మూడు కాలాల పంట గనుక నాలుగేళ్ళకోసారి ధర నిర్ణయం జరగాలనే ఉత్పత్తిదారుల సూచనను కేంద్రం పరిశీలిస్తుంది అని ఆయన ఈ సందర్భంగా హామీ యిచ్చారు.

'చెరకు పరిశ్రమ జాతీయం చెయ్యాలని కాంగ్రెసు ప్రభుత్వ ఆశయం. కాని, ఎగుమతులకు వుక్కిలంగా అవకాశం వున్న ఈ తరుణంలో పరిశ్రమను జాతీయం చేసినట్టయితే సజావుగా సాగే ఉత్పత్తి విధానం దెబ్బతినడానికి అవకాశం ఏర్పడుతుంది. ఈ నిమయంలో కేంద్రం పూర్తిగా కీల్చుకోవడానికి కొంత కాలం పట్టవచ్చు అని ఆయన వివరించారు.

చెరకు పరిశ్రమ ద్వారా వచ్చిన లాభాలలోను, పన్నులలోను 50 శాతం ఈ పరిశ్రమ అభివృద్ధికి కేటాయించాలనే చెరకు అభివృద్ధి సంస్థ సూచనను కూడా ప్రభుత్వం పరిశీలిస్తుందని ఆయన చెప్పారు.

దేశంలో చెరకు పంట అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వాల సహాయానికిగాను కేంద్ర ప్రభుత్వం అయిదవ పంచవర్ష ప్రణాళికలో రు. 11.13 కోట్లు కేటాయించిందని ఆయన వెల్లడించారు.

చెరకు రైతుల మహాసభకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రారంభోత్సవం చేస్తూ—'మన రాష్ట్రంలో వాణిజ్య పంటలలో ముఖ్యమైనది చెరకు. పన్నులు, ఎరువుల ధర, విద్యుచ్ఛక్తి రేట్లు పెరిగి చెరకు ఉత్పత్తి చెయ్యడానికి రైతులకు ఎక్కువగా ఖర్చుఅయ్యాయి. ఈ ఖర్చులను దృష్టిలో వుంచుకోకుండా నిర్ణయించిన చెరకు ధర రైతులను చాలా నిరుత్సాహపరిచింది. కష్టపడి పండించే ఆంధ్రప్రదేశ్ రైతు కంటే బీహారులో రైతుకు ఎక్కువగా ముట్టజెప్పడం అన్యాయంగా వున్నది. రైతులకు సగటున గిట్టుబాటు ధర కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో చర్చలు జరిపి రైతుకు న్యాయం చేకూర్చడానికి తోడ్పడుతుంది అని హామీ యిచ్చారు.

రాష్ట్రంలో కొత్తగా ఏడు పంచదార ఫ్యాక్టరీలు త్వరలో వెంకొల్పనున్నట్టు ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. నంద్యాల, హిందూపూర్, కోవూరు, తెనాలి, గద్వాల, హనుమాన్ జంక్షన్, పాలేరు ఈ ఏడు మిది ప్రదేశాలతో పాటు ఇప్పుడు నిర్మిస్తున్న పంచదార ఫ్యాక్టరీలు కూడా వీలయినంత వేగంగా నిర్మించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు.

'పంచదార ఫ్యాక్టరీలు లేని చోట, వాటిని స్థాపించడానికి అవకాశం లేనిచోట, ఖండసారి ఫ్యాక్టరీల స్థాపనకు అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. పంచదార పరిశ్రమను జాతీయం చెయ్యాలి. చెరకు కనీసపు ధర టన్నుకు ఈ 250గా నిర్ణయించాలి. 4 సంవత్సరాల కోసారి చెరకు ధర నిర్ణయించాలి. చక్కెరపై పూర్తి కంట్రోలు విధించాలి. చక్కెర లేవీ ధర హెచ్చించాలి. చెరకుపై అదనపు ధర విధానాన్ని సవరించాలి. జాతీయ చక్కెర బోర్డును ఏర్పాటు చెయ్యాలి. చెరకు ధర నిర్ణాయక సంఘాన్ని స్థాపించాలి. అభివృద్ధి— సరఫరా కార్యక్రమాల విధానం దేశమంతటికీ ఒకే విధంగా వుండాలి. ఎరువులు క్రిమికీటక అవసరాల ధరలు తగ్గించాలి— అనే ఈ పది విషయాలపై మహాసభలో చర్చలు జరిపి ప్రభుత్వానికి సూచనలు విజ్ఞాపనలు అందజేస్తారు.సభకు శాసనసభ్యుడు శ్రీఎం.నారాయణ రెడ్డి అధ్యక్షత వహించారు. వ్యవసాయమంత్రి శ్రీ జె. చొక్కారావు రైతుల సమస్యల పరిష్కారానికి కొన్ని ముఖ్యమైన సూచనలు ఇచ్చారు. మహాసభకు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు తమ తమ కష్టనష్టాలను వివరించి చెప్పారు. తొలుత ఆహ్వాన సంఘం ఛైర్మన్ శ్రీ పత్రిం పద్మనాభరావు స్వాగతం చెప్పారు.

సోషలిస్టు సమాజ స్థాపనలో ఉర్దూ రచయితల భూమిక

హైదరాబాదు, ఫిబ్రవరి 23 : దేశంలో సోషలిస్టు సమాజ స్థాపనలో క్రియాత్మకమయిన పాత్రను నిర్వహించవలసిందిగా ఉర్దూ రచయితలకు - తరతి—తపాలాశాఖ మంత్రి శ్రీ ఎస్. డి. శర్మ చేడిక్కడ జాలీలీ హాలులో ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీకి ప్రారంభోత్సవం చేస్తూ సూచించారు. రచయితలు, కవుల అందదండలు లేకుండా ఏ విప్లవమూ సాధ్యపడలేదని చెప్పారు. ముఖ్యమంత్రి బదులు రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు అధ్యక్షత వహించి ఆయన ప్రసంగాన్ని చదివారు. శ్రీ శర్మ ఇంకా ఇలా అన్నారు:

"సమాజంలోని పీడితవర్గాల ప్రజల ఆశయాలను, కోర్కెలను సరిగా ప్రతిబింబించడంలో ఉర్దూ రచయితలు కృతకృత్యులైనారు. మన స్వాతంత్ర్య పోరాటంలో కూడా వారు కీలకమయిన పాత్ర వహించారు. పరాయి పాలన నుంచి విముక్తి కోసం పోరాటం సాగించే ప్రజలను జాతీయవాద భావస్ఫూర్తి రచనలు ఉత్తేజితులను చేశాయి. ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదం కూడా ఉర్దూ నుంచి వచ్చినట్టిదే.

"ఉర్దూ ఐక్యతకు చిహ్నం. ఉర్దూకు సంబంధించినంతవరకు ఏ విధమయిన తగాదాకు ఆస్కారం లేదు. దేశంలో అన్నిమతాల వారికి అది వారసత్వంగా వచ్చిన భాష. ఇది పూర్తిగా భారతీయ భాష. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించింది. ఈ ఉర్దూ భాషా వికాసానికి అన్నిమతాల వారు ఎంతో దోహదం గావించారు."

"హైదరాబాద్ నగర అవతరణకు మూలకారకుడయిన మహమద్ కులి కుతుబ్‌షా గొప్ప గేయ రచయిత. చిరకాలం నుంచి ఉర్దూ దక్షిణాదిన ప్రజాదరణ పొందింది. మత సంబంధమయిన, సూఫీతత్వ ప్రబోధకమయిన సాహిత్యంతో పాటు గద్య, గేయ సాహిత్యం కూడా ఉర్దూలో బాగా చోటు చేసుకున్నది."

"ఆంధ్రప్రదేశ్‌లో ఉర్దూ మొట్టమొదట్నుంచి బాగా అభివృద్ధి చెందుతూ వచ్చింది. తాలిసారిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉర్దూను బోధనా భాషగా ప్రవేశపెట్టింది. ఉర్దూలో అనువాద విభాగం— దార్ ఉల్ తజుమా— కూడా తొలిసారిగా హైదరాబాదులోనే ఏర్పాటు కాబడింది.

ఉర్దూ అభివృద్ధికి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి స్వయంగా శ్రద్ధ తీసుకుంటున్నారు. గత పదేండ్లలో ఉర్దూ సాహిత్యం, భాష అభివృద్ధికి ఎన్నో చర్యలు గైకొనబడినవి. 1969 లో ఉర్దూ తరక్కి బోర్డు నెలకొల్పబడింది. అజాద్ ఇన్‌స్టిట్యూట్‌కు ఉర్దూ విజ్ఞాన సర్వస్వం వెలువరించే బాధ్యత వప్పగించబడింది. ఇప్పుడు ఉర్దూ అకాడమీ ఏర్పాటు చేయడం చాలా ఆనందించదగిన విషయం. యు.పి., బీహారులలో కూడా ఇలాంటివి ఏర్పాటయినవి."

కులి కుతుబ్ షా దినోత్సవం

హైదరాబాదు, ఫిబ్రవరి 23 : గోల్కొండ సోస్టైటీవారు 'ఇదారా—ఎ— అదాబియత్—ఎ—ఉర్దూ'తో కలసి సంయుక్తంగా ఈనెల 28 నుంచి నాలుగు రోజుల పాటు 'యూపుం—ఎ—కులి కుతుబ్‌షా' నిర్వహిస్తుంది. పురావస్తు, సాహిత్య, సంగీత, చిత్రలేఖన రంగాలలో హైదరాబాదుకు గల సాంస్కృతిక వారసత్వం పునరుద్ధరణ ఈ ఉత్సవ లక్ష్యం.

ఒక నిర్వహణ సంఘం ఇందు కోసం ఏర్పాటయింది. శాసనసభ ఉపసభాపతి శ్రీ సయద్ రహమాన్‌ఆలీ, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. పి. సేన్ సంయుక్త చైర్మన్లుగా వ్యవహరిస్తారు. సభ్యులు : శ్రీయుతులు మహేంద్రరాజ శాస్త్రెనా, ఎన్. వి. రావు, అక్బరుద్దీన్ సిద్దికి, రమన్‌రాజు శాస్త్రెనా, ఎన్. ఎస్. రాయబ్జీ, సిరాజుద్దీన్ ఆలిఖాన్, శ్రీమతి బిల్కిజులబాదిన్.

ఈ ఉత్సవంలో కుతుబ్‌షాహి కాలం నాటి వర్ణచిత్రాలు ప్రదర్శించబడుతాయి. శ్రీమతి శీలాధార్ సంగీత కచేరి ఏర్పాటు చేశారు. దక్కన్ కత్తి యుద్ధం పోటీలుంటాయి. గోల్కొండ కోటలో 'కులికుతుబ్‌షా' గురించిన నాటకం ప్రదర్శించబడుతుంది. హైదరాబాదు సంప్రదాయానుసారం చౌకీ ఏందు జరుగుతుంది.

29 వ తేదీన ఈ ఉత్సవాలను గవర్నరు శ్రీ సుఖాడియా ప్రారంభం చేస్తారు. కత్తి యుద్ధాలు, చేతివుత్తుల నైపుణ్యం, కుతుబ్—భాగ్యమతి ప్రణయగాథ చిత్రించే నాటక ప్రదర్శన ఈ ఉత్సవం ఇతర విశేషాలు.

మార్చి 1, 2, తేదీలలో ఉర్దూ,తెలుగు సాహిత్య గోష్ఠులు నిర్వహిస్తారు. ఆర్. టి. సి. కార్యక్రమం సిబ్బంది సామర్థ్యానికి నిదర్శనమని ఆయన చెప్పారు.

రాజధానిలో రద్దీ తగ్గించే కూకట్‌పల్లి పట్టణ పథకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 23: కుకట్‌పల్లిలో 1323 ఎకరాలలో ఒక అనుబంధ పట్టణాన్ని నిర్మించేందుకు సంబంధించిన పథకాన్ని గృహనిర్మాణమండలి రూపొందిస్తున్నదని, త్వరలో కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని పొందడానికిగాను ఒక పథకాన్ని తయారు చేయడం జరుగుతుందని ఆర్థిక మంత్రి శ్రీ పీడతల రంగారెడ్డి నేడు శాసనసభలో చెప్పారు.

టవున్‌షిప్ నిర్మాణానికి రు. 5.91 కోట్లు ఖర్చవుతుందని ఇందులో మధ్యస్థ ఆదాయవర్గాల ఇళ్ళు 600, స్వల్పాదాయ వర్గాల ఇళ్ళు 800, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ఇళ్ళు 1880 నిర్మించబడతాయని ఆయన చెప్పారు.

ఈ పథకం మొదటిదశలో 400 ఎకరాలలో గృహనిర్మాణం జరుగుతుందని ఆయన శ్రీ వై. వి. కృష్ణారావు,ప్రశ్నకు, ఆ ప్రశ్నపై ఉత్పన్నమైన అనుబంధ ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

యూసఫ్‌గూడాలో నిర్మిస్తున్న 500 ఇళ్లకు 24 వేల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి తెలిపారు.

కూకట్‌పల్లి టవున్‌షిప్ పథకాన్ని హడ్కోకి పంపించామని, ఇంకా అక్కడి నుంచి ప్రత్యుత్తరం రాలేదని ఆయన తెలియజేశారు.

3 అగ్ని ప్రమాదాలలో 15 మంది ఆహుతి

హైదరాబాదు, ఫిబ్రవరి 23: శ్రీకాకుళం జిల్లా, ఆనందపురం (చిత్రాగ్రహారం)లో నిన్న మధ్యాహ్నం సంభవించిన ఘోర అగ్నిప్రమాదంలో, ఒక పెంకుటింటిలో మొదలయి 11 మంది దిపాగతో వూపిరాడక చనిపోయారు. చనిపోయినవారిలో నలుగురు పురుషులు, తక్కిన ఏడుగురు స్త్రీలు. వీరిలో 8 మంది పిల్లలు.

మధ్యాహ్నం 2—30 గంటలకు అగ్నిప్రమాదం సంభవించినట్లు ఇచ్చిన సమాచారం ప్రకారం ఇళ్లకు నిప్పు అంటుకుంది దాంతో భయపడిపోయిన సై 11 మంది పరుగెత్తుకుంటూ చిత్ర అప్పయ్యగారి పెంకుటింటిలో దూరి లోపలినుంచి తలుపులు బిడాయించుకున్నారు. పొగ ఆ ఇంటిలోకిపోవడంతో వూపిరాడక అంతా చనిపోయారు.

ఈ ఘోర అగ్నిప్రమాదంలో 250 ఇళ్ళు, వాటిలోని సామగ్రి పూర్తిగా కాలిపోయాయి.

శ్రీకాకుళం నుండి అగ్నిమాపకయంత్రము వచ్చి మంటలను ఆర్పింది.

ఆనందపూర్ వీధురుపల్లి, తాలూకాలో వుంది.

చనిపోయినవారి పేర్లు: 1. చిత్రా చిన్నమ్మ 2. చిత్రా లక్ష్మీ వయస్సు 8 నెలల, 3. తొగిరి అప్పమ్మ. 4. వంజపల్లి చిన్న. 5 కంచాన పార్వతి వయస్సు 12 ఏండ్లు. 6. కంచాడ అమ్మన్న వయస్సు 7 ఏండ్లు. 7. కంచాడ నారాయణరావు వయస్సు 4 ఏండ్లు. 8. బొంగు సింహాద్రి వయస్సు 8 ఏండ్లు. 9. పాగిరి అప్పల నాయుడు వయస్సు 12 ఏండ్లు. 10. సక్కా అప్పల నారాయణ వయస్సు 7 ఏండ్లు. 11. లాభని సూర్యనారాయణ వయస్సు 6 ఏండ్లు.

ఆళ్లగడ్డ తాలూకాలో

(స్వ కీయ విలేకరి)

కర్నూలు, ఫిబ్రవరి 23: ఆళ్లగడ్డ తాలూకాలో మొన్న, నిన్న సంభవించిన రెండు ఘోర అగ్ని ప్రమాదాలలో యిద్దరు పిల్లలు, యిద్దరు పెద్దవాళ్ళు ఆహుతి అయిపోయారు.

కోటపాడు గ్రామంలో మొన్నరాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంలో 80 ఏళ్ళ వృద్ధుడు కారి చనిపోయాడు. కాలుతున్న బీడీని నిర్లక్ష్యంగా పారవేయడంతో ఈ ప్రమాదం సంభవించింది. 32 గుడిసెలు, 38 బస్తాల వడ్లు, యితర సామగ్రి కాలిపోయాయి. నష్టం సుమారు రు 32 వేలదాకా వుంటుందని అంచనా.

నలికం దిన్నె గ్రామంలో గితరాత్రి ఒక గుడిసెలో నిద్రిం అంటుకొని, ఒక మంచంమీద పడుకొని వున్న ఒక 26 ఏండ్ల స్త్రీ, ఆమె కుమారుడు, కుమార్తె అట్లాగే కాలిపోయారు. గుడిసెలో లాంతరు క్రిందపడిపోవడంతో ఈ అగ్ని ప్రమాదం సంభవించింది. ఆ చుట్టు ప్రక్కలున్న మూడు గుడిసెలు కూడా కాలిపోయాయి.

చెన్నపల్లిలో దొమ్మీ: ఏడుగురికి గాయాలు

చెన్నపల్లిలో మొన్న రెండు వర్గాల వారి మధ్య దొమ్మీ జరిగింది. ఫలితంగా ఏడుగురు గాయపడ్డారు. ఇరువర్గాల వారు రాళ్ళు విసురుకున్నారని, తుపాకులు ఉపయోగించినట్టు తెలుస్తోంది.

ఆలూర తాలూకా, చిప్పగిరి గ్రామం పొలంలో పనిచేసుకుంటున్న బోయ మనుష్యుల పై అదుగు శత్రువులు తుపాకులతోను, కుర్రలతోను దాడి జరిపారు. ఫలితంగా గాయపడిన మనుషులను సంతకల్లు ఆస్పత్రిలో చేర్చారు.

ఈ దాడికి భూమి తగాదా కారణమైనట్లు తెలుస్తోంది. పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

కేంద్ర బడ్జెట్ : సభ్యుల సూచనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: ఆర్థికశాఖ పార్లమెంటరీ సలహాసంఘం సమావేశం నేడు జరిగింది. ఎక్సయిజు సన్నుల తగ్గింపు, అభివృద్ధి రిబేటు పునరుద్ధరణ, సన్నుల వ్యవస్థ క్రమబద్ధం గావించడం, ప్రభుత్వ సెక్యూరిటీలపుల సెంపుదల, మొదలయిన సూచనలు పలువురు సభ్యులు చేశారు.

ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఈ సూచనలను విన్నారు.

బడ్జెట్‌పై చర్చ ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ ఫిబ్రవరి 23: 1976—77 రాష్ట్ర బడ్జెట్ పద్దులపై నేడు శాసన సభలో చర్చ ప్రారంభమైంది. ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. శ్రీ కృష్ణ చర్చను ప్రారంభించారు. శ్రీయుతులు కె.కె.వి. సత్యనారాయణ రాజు ,ఇందిటి. చిట్టినాయుడు (కాం) ఎం. ఆర్. జాన్ (కాం) విజయ శిఖామణి (కాం)సి. సన్యాసిరావు (కమ్యూ) కె. సోమేశ్వరరావు, కె. సైదయ్య (కమ్యూ) కుమారి ఎం. కమలమ్మ (కాం) చర్చలో పాల్గొన్నారు.

సినీ కథా మంజరి
తెలుగు సినిమా మాసపత్రిక
పూర్తి ఆఫ్‌సెట్ మల్టీకలర్‌తో
అత్యంత కళాత్మకంగా
తరుణంలో చదివి ఆస్వాదించదగిన
కొత్త తరహా వినూత్న పత్రికగా మీ మనస్సుల్ని
ప్రతిబింబించే కథనాలతో
అంతర్జాతీయంగా పేరెన్నికగల
సినిమా రంగాలతో 1/4 క్రౌన్ సైజులో
రోజుకొకటి చొప్పున కొనదగినది!
అడ్వాన్సు చెల్లించి జీవితకాల సభ్యులు కండి!!
సినీ కథా మంజరి
IV-5-37 రాజు ఆర్కేడ్ మార్కెట్ యూ
హైదరాబాద్-500 001

ఇద్దరు డాక్టర్ల ప్రాణాలు బలిగొన్న అసూయ

(ప్రత్యేక విలేఖరి)

హైదరాబాదు, ఫిబ్రవరి 23: వృత్తిలో అసూయాకారణంగా ఘటశ్రేష్ఠ పోలీసుస్టేషను పరిధిలోని ఇద్దరు డాక్టర్లు ప్రాణాలు పోగొట్టుకున్న ఉదంతం ఒకటి వెలుగు చూచింది.

ఏదులాబాదు చివర పిల్లాయపల్లి గ్రామంలో 30 ఏళ్ల వయసు గల వేపురు రాఘవులు డాక్టరుగా వుంటున్నాడు. అక్కడికి సమీపంలోని చిన్నరావిరాలలో కడవేరు బాలయ్య అనే అతను వైద్యం వృత్తిలో వున్నాడు.

రాఘవులుకు సంచి ప్రాక్టీసు వుండేదని, గ్రామస్థులంతా అతని పనితనాని మంచిగా అభిమానిస్తూ వుండేవారని బాలయ్య ప్రాక్టీసు అంతంత మాత్రంగానే వుండేదని— అందువల్ల బాలయ్యలో ఇద్దరికీసూయ పేరుకు పోయిందని అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

ఈనెల 18వ తేదీన రాఘవులు సమీప గ్రామమైన అనంతారంలో ఒక రోగినిపరీక్షించి సాయంత్రం యింటికి తిరిగి వస్తుండగా డాక్టర్ బాలయ్య గ్రామ సరిహద్దుల్లో దారి కాశాడు. రాఘవులు దగ్గరికి రాగానే కత్తితో పొడిచి చంపేశాడు. తర్వాత ప్రక్కగా వున్న మురుగుకాలువలో శవాన్ని పారేశాడు.

రాఘవులు సమయానికి ఇంటికి చేరుకోకపోయే సరికి అతని భార్య ఆ రాత్రి సమీపించే అదంతారం వంపించింది. ఆ మనిషిఅదంతారం వెళ్లి వస్తుండగా మురుగు కాలువలో రక్తం పడుగులో పరిచున్న రాఘవుల శవం కనిపించింది.

డాక్టరు హత్యోదంతం చుట్టుప్రక్కల గ్రామస్థులకు చెప్పి పోయింది. అంతాతరువాత హత్య జరిగిన స్థలానికి పిల్లి చూశారు. అక్కడ వారికి ఒక సీసీకోరిన్న వాచీ కనిపించింది.

ఆ వాచీ బాలయ్యది అన్నదే నిరూపణ కాలేదని, ఇద్దరు డాక్టర్లు పరస్పరపు ద్వేషం కారణంగా ప్రబలు విద్వేషాలు చెలరేగి హంతకుడెవరో వెంటనే పసిగట్టేశారు.

ఇదిలావుండగా— డాక్టరు బాలయ్య రాఘవులు చంపిన తర్వాత తన ఘోరానికి పశ్చాత్తాపంతో కుళ్ళిపోయి వెళ్లి ఆ పూరి పర్వంత్‌తో నిజం చెప్పేశి లొప్పు ఒప్పేసుకున్నాడు.

గ్రామస్థులకు ఈ విషయం తెలుసుదు. డాక్టరు రాఘవులు చంపేశాడన్న కోపంతో రెచ్చిపోయి ఎదురు కనిపించగానే యిష్టం వచ్చినట్టు కొట్టేశారు. ఆ దెబ్బలకు బాలయ్య మరణించాడు.

ఎల్కాపురి సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎన్. వి. కృష్ణమూర్తి పర్యవేక్షణలో సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ దామోదరాచారి కేసును దర్యాప్తు చేస్తున్నారు.

సర్వతోముఖాభివృద్ధికి ఆర్థికస్వాతంత్ర్యం ముఖ్యం: ప్రధాని

నాందేడ్, ఫిబ్రవరి 23: రాజకీయ స్వాతంత్ర్యం తరువాత ఆర్థిక స్వాతంత్ర్య సాధనకు ప్రభుత్వం పాటిస్తున్న కృషితో సహకరించవలసిందిగా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి, నాందేడ్ పట్టణభాగంలో వున్న పారిశ్రామికవాడవద్ద ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రజలకు ఉద్బోధించారు.

ఈ ఆర్థిక స్వాతంత్ర్యం సాధించాలంటే ప్రజలు కష్టపడి పనిచేయుటము, క్రమశిక్షణతో మెలగుటము, ఆత్మవిశ్వాసంతో పనినేయుటము అవసరమని ఆమె అన్నారు.

ప్రభుత్వాన్ని బలహీనపరచే విధ్వంసక శక్తులు, దేశద్రోహశక్తులకు దూరంగా వుండవలసినదిగా ఆమె కోరారు.

ప్రభుత్వం బలహీనమైపోతే జాతి, ఆర్థిక స్వాతంత్ర్యానికి ప్రాతిపదిక అయిన సర్వతోముఖ అభివృద్ధిని సాధించలేరని ఆమె తెలియజేశారు.

దేశంకోసం త్యాగం

లాస్‌ఏంజిలెస్ ఫిబ్రవరి 23: భారత దేశాన్ని బలిష్ఠమైన దేశంగా రూపొందించడానికి గాను ప్రజలు త్యాగాలు చెయ్యవలసి వున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఉద్బోధించారు.

నిలువని పనిచేసినా దాని వల్లనే సత్ఫలితాలు కూడా కొంత వుండకపోవచ్చు, ఒక ఆదర్శాన్ని నమ్మినప్పుడు దానివల్ల కొన్నిగ్రహాలు, ఘర్షణలు మోగిపోక తప్పదని శ్రీమతి గాంధి అన్నారు.

కొల్హాపూర్‌కు 50 కిలోమీటర్లదూరం లోని ఈ ప్రాంతంలో రూ. 59 కోట్ల వ్యయంతో బహుళార్థసాధక నిర్మాణం జరుగుతున్న ఆనకట్ట నిర్మాణ కార్యక్రమానికి ప్రారంభోత్సవంచేస్తూ ప్రధాని పైవిధంగా అన్నారు.

ఈ ఆనకట్ట నిర్మాణం వల్ల మహారాష్ట్ర కర్నాటక సరిహద్దులకు ఆనుకునివున్న కొల్హాపూరు (మహారాష్ట్ర) జిల్లాం (కర్నాటక) జిల్లాలు వ్యవసాయ రంగంలో సుసంపన్నం కావు.

ప్రధానమంత్రి ఇక్కడికి రాకముందు మౌలి కాట్టేరా వద్దనున్న ఆనకట్టతో పాటు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. బి.చవాన్ కూడా ఇక్కడికి వచ్చారు.

ప్రధాని ఇక్కడికి రాకముందే కొన్నిగంటల ముందు దించే ఇరుకైన రోడ్లు ప్రయాణంలో దాదాపు 40 మందికి జరుగుతుందని అనుకోవడం - విరోధించారు. ప్రధాని హెలికాప్టర్ దిగగానే "ఇందిరాగాంధీకి జై" అంటూ జనమంతా నినాదాలు చేశారు.

నగ్న చిత్రాల సినీపోస్టర్లు: అసెంబ్లీలో ప్రస్తావన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 23 : అసభ్యమయిన చిత్రాలతో సినీపోస్టర్లను బహిరంగ ప్రదేశాల్లో ప్రదర్శించకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు శాసన సభలో హామీ ఇచ్చారు.

ప్రస్తుతం వున్న అధికారాలు చాలక పోతే, చట్టం చేయడానికి కూడా ఆలోచిస్తున్నట్టు ఆయన స్పష్టం చేశారు.

రాజధానిలో "యువజనం కాలేంది" అనే తెలుగు చిత్రం పోస్టర్లు బహిరంగా వున్నవని, అటువంటివి నైతిక కళాశాల సమీపంలోనే వున్నవని, సద్యా సంస్థలు దగ్గరలో అని పుంజుం యువతి యువకులకు శ్రేయస్కరం కాదని శ్రీ యస్. వెంకట రెడ్డి (పి. డి.) ఒక సామాజిక ప్రాధాన్యం ప్రతిపాదిస్తూ అన్నప్పుడు ముఖ్యమంత్రి పైవిధంగా చెప్పారు.

ఈ పోస్టర్లు తీసివేయడానికి పోలీసు

గంటల పంచాంగం

శ్రీ శాక్షస నం. మాఘ బహుళ దశమి 1976 ఫిబ్రవరి 24 మంగళవారం బహుళ ఏకాదశి రా. 12—06, మూల రా. 3—00 వర్జ్యం సా. 10—44ల 12.22 కు. వర్జ్యం రా. 1—22 ల 3—00 కు.

1976 ఫిబ్రవరి 25 బుధవారం బహుళ ఏకాదశి రా. 12—15 పూర్వాషాఢ రా.3—48. వర్జ్యం ప.12—55ల 2—34 కు.

శివలెంక శంభు ప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒరు లేయిని యొనరించిన
నరవర యిప్రియము నిన మనుబంధనకును దా
నొరులకు నవి సేయుకునికి
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్
(మహాభారతము)

శ్రీ శాక్షస నం. మాఘ బహుళ దశమి
మంగళవారం

నిక్సన్‌చైనాయాత్ర

అమెరికా అధ్యక్షుని హోదాలో వాలుగేళ్లక్రితం రిచర్డ్ నిక్సన్ చైనా సందర్శించారు. ఇప్పుడు మా మూలు అమెరికన్ పౌరుని హోదాలో మళ్ళీ ఆ దేశం సందర్శిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడుగా అప్పుడు చైనాలో ఆయనకు వింతటి ఘన స్వాగతం లభించిందో ఇప్పుడు మామూలు పౌరుడి హోదాలోకూడా అంతటి ఘన స్వాగతమే లభించింది. క్రిందటిసారి చైనా సందర్శించినప్పటికీ, ఇప్పటికీ కడచిన ఈ నాలుగేళ్లలో శ్రీ నిక్సన్ జీవితంలో ఎంతో మార్పు వచ్చి, ఆయన పరిస్థితి పూర్తిగా తల్కిందులైపోయింది. వాటర్‌గేట్ కుంభకోణం ఫలితంగా అమెరికా అధ్యక్షపదవికి రాజీనామా ఇచ్చి, వ్యక్తిగాకూడా తన పరువు ప్రతిష్ఠలు పూర్తిగా కోల్పోవలసి వచ్చింది. ఫోర్డ్ ఇచ్చిన క్షమాభిక్షతో నేర విముక్తుడైనప్పటికీ, దగా కోరుగా, అవినీతిపరుడుగా ఆయనకు పడిన ముద్ర ఇంకా చెరగిపోనేలేదు.

అటువంటి వ్యక్తిని చైనా ఎందుకు ఆహ్వానించింది, స్వయంగా బోయింగ్ విమానం పంపి తమ దేశానికి రప్పించడమేగాక, ఒక దేశాధినేతకు ఇచ్చేటంత గొప్ప గౌరవస్వాగతాలను ఎందుకు ఇచ్చిందీ ఎవరికీ అర్థం కావడంలేదు. చైనా అమెరికా సంబంధాలను మెరుగుపరచడంలో శ్రీ నిక్సన్ జరిపిన కృషికి ప్రశంసాపూర్వకంగా, నాలుగేళ్ల క్రితం ఆయన చైనా సందర్శనకు జ్ఞాపకచిహ్నంగా నిక్సన్ దంపతులను మావోసేటుంగ్ ఆహ్వానించినట్లు చైనా అధికారులు చెబుతున్నారు. అయితే అమెరికాలోనూ ఇతర తావుకూడా పలువురు, అమెరికా అధ్యక్షుడైన శ్రీ ఫోర్డ్‌ను కించపరచడానికే శ్రీ నిక్సన్‌ను చైనా ఆహ్వానించి ఉంటుందని అనుమానిస్తున్నారు. ఇందులో ఎంత నిజం ఉన్నదీ తెలియదుగాని, ఇటీవల ఫోర్డ్ పెకింగ్ యాత్రానంతర ఫలితాలు చైనా వాయకులకు ఆశాభంగం కలిగించినవని, చైనా అమెరికా సంబంధాలు మరింత మెరుగుపడకపోగా, తామాశించినట్లు రష్యా అమెరికాలకుపరిపొద్చాల రానందుకు వారు వ్యధచెందుతున్నారని అనుకోడానికి ఆస్కారం లేకపోలేదు.

అమెరికాకు సంబంధించినంత మటుకు, నిక్సన్ చైనా వెళ్లడం అక్కడ ఎవ్వరికీ ఇష్టమున్నట్లు కనిపించదు. శ్రీ ఫోర్డ్ బహుశా చైనా ఉద్దేశ్యం తెలిసే ఏమోగాని, బహిరంగంగానే తను చిరాకు వెలిబుచ్చారు. ఈ యాత్రకు ఎటువంటి ప్రాముఖ్యం లేదని, ఏటా 10 వేల మంది అమెరికన్లు జరిపే చైనా యాత్రలలో ఇదొకటని ఆయన ఈసడించారు. నిక్సన్ చైనా పర్యటనకు ప్రాముఖ్యం లేని మాట నిజమే. ఈ పర్యటనవల్ల అమెరికా విధానాలు మారుతాయని చైనాకూడా అనుకొని ఉండదు. అయితే ఈ యాత్ర ఉభయదేశాల మధ్య మరింత సదవగాహనకు తోడ్పడితే సంతోషించవలసిందేగదా. అదిగాక చౌఎన్‌లై మరణానంతరం, చైనాలో జరుగుతున్న పరిణామాలు ఎటువంటివో అని ఎటు దారి తీయగలవో, నిక్సన్‌ద్వారా అమెరికన్ను తెలుసుకోగల అవకాశం తప్పకుండా ఉంటుంది. ఈ యాత్ర వల్ల ఎవరికి ఎటువంటి ఉపయోగం ఉన్నా లేకపోయినా, నిక్సన్‌కు మాత్రం పతనమైపోయిన తన ప్రతిష్ఠను కొంతైనా పునరుద్ధరించుకోగల వీలేర్పడవచ్చు

భారతీయ నృత్యాలపై స్వీడన్ రాకుమారి మోజు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: స్వీడన్ రాకుమారి శ్రీమతి క్రిస్టినా భారతీయ నృత్యాలంటే చాల మోజు పడ్డారు. భారతీయ నృత్యాలను చూచేందుకు భర్తతో సహా అదే పనిగా వేడెక్కడకు వచ్చారు.

"భారతీయ నృత్యాలంటే నాకు యిష్టం. వాటిని నేర్చుకోవాలని కూడా వుంది." అని అన్నారు.

శ్రీమతి క్రిస్టినా స్వీడన్ రాజు సోదరి. ఈమె భర్త శ్రీ మాగ్నూసేన్. వీరు 80 మంది సభ్యులుగల తమ బృందంతో యిక్కడ జరిగే, సంప్రదాయకమైన, శాస్త్రీయమైన భారతీయ నృత్యోత్సవాలకు వచ్చారు.

"భారత్‌కు రావడం నాకు చాలా సంతోషంగా వుంది" అన్నారామె. ఈ రాజ దంపతులు తమ బృందంతో ఆగ్రా, జైపూర్, ఉదయ పూర్, బొంబాయి సందర్శిస్తారు.

కథానికల పోటీ

ఆలూరు, ఫిబ్రవరి 23 : స్థానిక లలిత కళాసమితి, అవుల్సాహిక రచయితలకు కథానికల పోటీ నిర్వహించడానికి నిశ్చయించారు.

రచనలు చేరవలసిన ఆఖరుతేదీ మార్చి15 బహుమతి ప్రదానం శ్రీ మధురాంతకం రాజారాం చేస్తారు. వివరాలు శ్రీయుం. హెచ్. వి. సుబ్బారావు, కార్యదర్శి, లలిత కళా సమితి, ఆలూరు. (518 395)నుంచి పొందవచ్చు.

మార్కెట్ ధరలు

బంగారం-వెండి ధరలు

హైదరాబాద్‌లో

హైదరాబాదు, ఫిబ్రవరి 23 :—

వెండి కిలో
—కొనుగోలు ధర రు. 1135 -00
అమ్మకపు ధర 1160—00
,, 10 గ్రాముల ధర రు. 12 - 00

బంగారం తులం
కొనుగోలుధర రు. 632—00
అమ్మకపు ధర రు. 638—00

బొంబాయి, కలకత్తాలలో

బొంబాయి, ఫిబ్రవరి 23 ఈ రోజు పసిడి ధరలు ఇటా వున్నాయి:

స్టాండర్డ్ బంగారం(రెడీ రూ 561—00
వెండి రెడీ) రూ 1157—00
కలకత్తా—వెండి (రెడీ)రూ. 1145—00

బొంబాయి నూనెగింజల మార్కెట్

అనిమిదిం గింజలు—
1976 (ఏప్రిల్) 164—50
అవిశగింజలు—
1976 (ఏప్రిల్) 184—00
మిరియం (మార్చి) — 1235—00
,, (మే) — 1250—00

ఖమ్మంజిల్లా గ్రంథాలయం

అయ్యా! ఇక్కడ ఖమ్మం జిల్లా ప్రాంతీ గ్రంథాలయం ఒకటి ఉంది. కానీ ఆ గ్రంథాలయం ఏట్టడానికి చివరగా ఉండి చదువరులకు అందుబాటులో లేదు. పట్టణ జనాభా సుమారు 80 వేల వరకు ఉంటుంది. అంతేగాక ఆ గ్రంథాలయానికి పత్రికలు గూడా ఎక్కువ రావు. అసలు ఆ గ్రంథాలయం పట్టణంలో ఎక్కడ ఉందో మూడు వంతుల మందికి సరిగ్గా తెలియదనుటలో ఆశ్చర్యమేమీలేదు.

గ్రంథాలయాధికారులు ఈ విషయాలు గమనించి, పాఠకులకు అందుబాటులో ఉండేలా గ్రంథాలయాన్ని మెయిన్ బజారులోకి మార్చినచో పాఠకులకు సౌకర్యంగా ఉండగలదు.

—ఆర్. ప్రకాశరావు (కార్యదర్శి),లోభన్ ఫ్రెన్స్ యూనిట్, కూలీలైన్, కొత్తగూడెం 507101.

దేవరకొండ జనం ఇబ్బందులు

అయ్యా! మా వూరి జనసంఖ్య 16 వేలు. ఇంతకుముందు ఇక్కడవున్న లేడీ డాక్టరు బదిలీ అయిపోయి కనీసము మూడు నెలలు కావచ్చుచున్నది. ఇక్కడి ఆసుపత్రికి రోజుకు 4 వందల మంది స్త్రీలు, 5 వందలమంది పురుషుల అవుట్ పేషంట్స్ వచ్చుచున్నారు. మా ఆసుపత్రిలో వున్నది ఒకే మగ డాక్టర్. ప్రసూతి మరియు ఎమర్జెన్సీ కేసులు వచ్చినపుడు డాక్టర్ ఒక్కరే చూచుకొనుచున్నాడు. ఇక్కడి క్యూలో గంటల తరబడి అవుట్ పేషంట్స్ నిల్చోవలసి వచ్చుచున్నది.

ఆరోగ్యశాఖ పై అధికారులు దృష్టిలో పెట్టుకుని ఆలస్యము చేయకుండా మా వూరికి లేడీ డాక్టరులేని కొరత తీర్చగలరని మేము ప్రార్థించుచున్నాము.

—జి. కృష్ణయ్య, ఇతరులు బాంబే హెయిర్ డ్రెసింగ్ సెంటర్, దేవరకొండ, వ. జి.

శ్రీరాంనగర్-మాచెర్ల రైలు మార్గం

అయ్యా! ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము నందు తెలంగాణా ప్రాంతము ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లా, చాల వెనుకబడినది. ఇది 12 తాలూకాలుగల పెద్ద జిల్లా యీ జిల్లాయందు రవాణా సౌకర్యములు తగినన్నిలేవు. రైలు మార్గాలు ఇంకా చాలా తక్కువ.

గుంటూరు—మాచెర్ల రైలుమార్గమును ఇంకా ముందుకు పొడిగించి, నికింద్రాదాదు—ద్రోణాచలం రైలు మార్గము యందలి 'శ్రీరాంనగర్'తో కలిపినచో, నల్గొండ మరియు మహబూబ్‌నగర్, జిల్లాలయందలి అనేక మారుమూల ప్రదేశములను మరియు తాలూకా కేంద్రములను వేరుగా గుంటూరు పట్టణమునకు దగ్గరగావించినట్లగును. దీనివల్ల ఇప్పుడు ఒకే జిల్లాయందు సరియైన సౌకర్యములులేని, ఆత్మకూరు, వనపర్తి, నాగర్‌కర్నూలు, అచ్చంపేట మరియు దేవరకొండ ఇంకా ఇతర తాలూకాలు, శ్రీశైలం మరియు నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు నేరుగా మార్గము కలిపించినట్లగును. దీని ద్వారా యీ ప్రాంతాలు వ్యవసాయంకంగా పారిశ్రామికంగా ముందంజ వేయును. ఇంకా ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలు ఇంకా దగ్గరగును.

లేఖలు

యీ శీర్షిక మార్గము వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి పథకం యందు మొదటిదిగా ఎన్నదగును.

—యుం. ఎస్. ఆర్. పనుపుల, అప్పరాల కుహబూబ్‌నగర్ జిల్లా.

జంటనగరాలలో పారిశుద్ధ్యం

అయ్యా! దినపత్రికలోను, రేడియో వార్తలలోను వివరించిన దానిని బట్టి జంట నగరాలలో వివిధ ప్రదేశాలలో అక్రమంగా ఆక్రమించుకునివున్న 10 వేలమంది గుడిసెవాసులకు పట్టాలు పంపిణీ చేయబోతున్నట్లు రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ నరసారెడ్డి చెప్పినట్లు గోచరించింది. హైదరాబాద్‌లోని 30 ఎకరాలతో సహా జంట నగరాలలో మొత్తం 90 ఎకరాల ప్రభుత్వ స్థలాలకు పట్టాలివ్వబోతున్నట్లు ప్రకటించారు. ఒక్కప్రక్క జంట నగరాలను సందన వనాలుగా అభివృద్ధి చెందాలని, నగర మధ్యంలో పారిశుద్ధ్యానికీ, దోమల నివారణకు గట్టి చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ అధికారులు ప్రయత్నాలు చేస్తుండగా, నగర మధ్యంలో నారాయణగూడ, హిమాయత్‌నగర్ వంటి ముఖ్యమైన ప్రాంతాలలో అక్రమంగా ఆక్రమించుకుని గుడిసెలు వేసుకునివున్న పేద ప్రజలకు అదే స్థలాలకు పట్టాలివ్వబూనుకొనడంవల్ల పారిశుద్ధ్యం కుంటుపడటమేకాక, నగరశోభ శాశ్వతంగా చెడిపోతుంది.

ఈ 10 వేల మందికి పట్టాలు ఇవ్వడంకంటే, యీ పేద ప్రజలకు తమిళనాడు ప్రభుత్వం కల్పించిన మాదిరిగా ఆవుసింగ్ బోర్డువారిచే గృహాలను నిర్మాణం జరిపించి వారికి అద్దెకోసం గోల పద్ధతిపై వేరే ప్రత్యామ్నాయ ప్రదేశాలలో ఏర్పాటుచేస్తే, వారికి ప్రయోజనం వుంటుంది. నగరశోభ, పారిశుద్ధ్యం మెరుగువరచేందుకు వీలవుతుంది. కనుక ప్రభుత్వం యీ సూచనలు గమనించాలని కోరుచున్నాను.

—ఎ. జి. కె 1—8—254, చిక్కడపల్లి, హైదరాబాద్.

జంటనగరాలలో వంటకట్టె

అయ్యా! జంట నగరాలలో వంటకట్టె సరసమయిన ధరలకి దొరికేట్లు చూడాలని అధికారులకి మనవి చేసుకుంటున్నాను.

మల్లిక్ మహమ్మదలీఖాన్, ఉప్పల్.

గాలేరు ప్రాజెక్టు

అయ్యా, రాయలసీమలో కర్నూలుజిల్లా నంద్యాల తాలూకాలో, వెనుకబడిన కొండ ప్రాంతములు కలవు. వీటికి వర్షాధారము చేత ప్రజలు జీవించవలెను. ఈ గ్రామములకు సరియైన నీటి ఆధారము లేక భూమి లభ్యతయు, సేద్యము చేయలేకయున్నది. అచ్చట గ్రామములకు గాలేరు ప్రాజెక్టు నిర్మించిన నీరు సప్లయి తీసుకొనగలదు. ఈ గాలేరు వెలుగోడు రుం, బోయిడిపుంకలను, పర్యవసాలు దున్నది. నలమకొండలగీ పుట్టి, సిద్ధాపురం మీదుగా వెలుగోడు, బోయిరవుల మధ్య నుంచి పారుచు, బాధ తరము దగ్గర "నిప్పవాగు"లో కలియుచున్నది. నీరు రైతులకు ఎలాటి ఉపయోగము లేకుండ కలియుచున్నది. గాలేరుప్రాజెక్టు నిర్మించిన 50 గ్రామములను "కరువు" నుంచి తప్పించవచ్చును. ఈ ప్రాజెక్టు నుంచి నెట్టబడిన నీళ్ళు ఎక్కడుండు పొగులోకి రాగలవు. ఈ ప్రాంతము ప్రజలు కొన్ని ఎన్నడులు బాగా పడుతూ బతుకుతున్నారు, పనులు లేక గ్రామములకు తీరాలు కోసం వలస పోవుచుంటారు. ప్రభుత్వమువారు కూడ "తక్కువ రిమిక్ పే" ఈ గ్రామములకు ప్రతి సంవత్సరము కరువుమంజూరు చేయుచున్నారు.

డాక్టర్ ఎల్. జోజప్, ఇంటి నెం. 86—5,శంకులపుర్మీ, నంద్యాల.

"చేనేత కార్మికులు"

అయ్యా, గద్వాల చేనేత పనిలో ప్రసిద్ధి గాంచినది. యిక్కడ 200 మంది చేనేత పనిపై ఆధారపడి ఉన్నారు. ఒక్క కార్మికుడు బాగా కష్టపడి పని చేస్తే నాలుగు చీరలు నెలకు తయారు చేయగలడు. 180 రూ. చీర మొదలు కొని 1000రూ.ల చీరను నెయ్యగలరు. మా గద్వాల చేనేత పనివారు ఎంత ఖరీదు గల చీరనేసిన, పగలు రేయి కష్టపడి పని చేసే వారు (చేనేత పనివారు) చిరిద్రులుగానే మిగిలి పోయారు. వాటికి కారణాలు 1. నేత పని వారికి కూలి చాలతక్కువ. 2. సరియైన సమయానికు కార్మికులకు ముడి సరకు అదివ్వకపోవడం. 3. చేనేత సహకార సంఘంలో కార్మికుల చీరలను ఖరీదు చెయ్యక పోవడం. ఈ కారణాల వలన మా కార్మికులు ఇంచాక్రింది మెట్టుపే ఉన్నారు. మరి పైమెట్టుకు ఎప్పుడు చేరగలమో! కావున మన ప్రభుత్వము వారి కష్టాలను తెలుసుకొనినాడే మా గద్వాల చేనేత కార్మికులు ముద్దుగా మూడు పూటలు భోజనం చేయగలరు.

ఎస్. వెంకటస్వామి, ఎస్. టి. ఆర్. అభిమాన సంఘం, మార్కండేయ గుడి దగర, రాజవీధి, గద్వాల.

విజయవాడ-ద్వారకా తిరుమల

అయ్యా, విజయవాడ నుండి ద్వారకా తిరుమల పోవు డైరెక్టు బస్సులు లేక పోవుట వలన యాత్రికులు ఇబ్బంది పడుచున్నారు. యాత్రికులు విజయవాడనుండి ఏలూరు వచ్చి ద్వారకా తిరుమల బస్సు ఎక్కుచున్నారు. విజయవాడ నుండి ఏలూరు వచ్చు బస్సులు ఏ మాత్రం ఆలస్యమైనా యాత్రికులు ద్వారకా తిరుమల బస్సు అందుకోలేక ఇబ్బంది పడుచున్నారు.

ఎస్. శ్యామ్ ప్రసాద్, కేర్ ఎస్. ఎస్. ఆర్. మూర్తిగారు, అశోక్‌నగర్, మోతా గార్డెన్, ఏలూరు—2.

మధిర కాలేజి

అయ్యా!మధిరతాలూకాఖమ్మంజిల్లాలో ప్రముఖ విద్యా కేంద్రము, ఇచ్చట ప్రస్తుతము గవర్నమెంటు జూనియర్ కాలేజీ కలదు. ఇందులో ఒక్క యింటర్ మీడియట్‌లోనే 400 మంది విద్యార్థులుకలరు. ఈ తాలూకాలో దీనిక్రింద (1) బనిగండ్లపాడు (2) సిధినురం (3) కాలేజీ రాసెంటరులలో మూడుజూనియరు జీలు గలవు. పై కాలేజీ విద్యార్థుల సౌకర్యము కొరకు తాలూకా కేంద్రము అయిన మధిర జూనియరు కాలేజీని సీనియరు కాలేజీగా మార్చినచేడల ఈ వెనుకబడ్డ మధిర తాలూకా విద్యార్థులకు సౌకర్యముగా ఉండును. గనుక విద్యాశాఖాధికారులు యింటర్ డిగ్రీ కళాశాలను ఏర్పాటుచేయ గలరని కోరు చున్నాను.

ఇరుకుళ్ల లక్ష్మి నరసింహారావు, కార్యదర్శి, వర్తక సంఘం, మధిర.

రాశిఫలం

24-2-1976మంగళవారం

ఈ నం. 1897 ఫాల్గుణ మాసం 5

మేషం :— అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. విద్య వైజ్ఞానిక రంగాలల్లో ఖ్యాతి లభిస్తుంది.

వృషభం :— ఆదాయం కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం ఎదుర్కొంగి. ఆరోగ్యం బాగుండదు.

మిథునం :— రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

కర్కాటకం :— రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. దైవకార్యాలు చేరవేరతాయి.

సింహం :— వృత్తిలో ఆదాయం బాగుంటుంది. సాహసంతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి.

కన్య :— ఆర్థిక వ్యవహారాల్లో మెరుగు మాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

తుల :— వ్యాపార విస్తరణ ప్రయత్నాలుబాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు.

వృశ్చికం :— మీ ఆలోచనలు ప్రయోజనకరంగా ఉంటాయి. కుటుంబ సంతోషం లభిస్తుంది.

ధనస్సు :— మీ కార్యక్రమాల్లో అనుకూలత లభిస్తుంది. బంధు మిత్రులను కల్సి కొంటారు.

మకరం :— ప్రయోజనం లేని శ్రమ కలుగుతుంది. వ్యతిరేకమైన వార్తలను వింటారు.

కుంభం :— సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. శుభ కార్యాల విషయంలో అభివృద్ధిని సాధిస్తారు.

మీనం :— అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రతిపత్తులు బాగుంటాయి. దైవ కార్యాలు చేరవేరతాయి.

-మహేష్

మాడూరిసమస్య

బుదరాలపేట సమస్య

(రు 10 బహుమతి పొందిన లేఖ)

గత 25 సంవత్సరాలుగా మా వూరు అంధకారంలో ఉంది.

కె. సుబ్బరావు, కోరే పి. జనార్దనరావు, బుదరాలపేట, బరసంపేట తాలూకా (పరంగల్లు)

రుద్రంగి కొరత

మా వూరికి విద్యుత్ లేదు.

ఈ. మధుసూదన్, రుద్రంగి, (కరీంనగర్.)

రకాసిపేట లోటు

జనాభా 4000. పోస్టాఫీసు లేదు.

పి. సీతామణి, సి. లక్ష్మి, రకాసిపేట, బోధన్ తాలూకా (నిజామాబాదు.)

ఆకాశవాణి

మంగళవారం - ఫిబ్రవరి 24

హైదరాబాదు-ఎ

ఉ. 6—10 భక్తిరంజని : తూము నరసింహదాసు, రామదాసుల కృతులు 6—40 సుభాషితాలు: పి.మాధవశర్మ 7—15 చైతన్య రథం 7—30 చిత్రసీమ 8—25 జిల్లా సమాచార లేఖ 8—30 వి. లక్ష్మి : గానం.

మ. 11—45 ఉన్నతపాఠశాలకు, తొమ్మిదవ తరగతి విద్యార్థులకు తెలుగుపాఠం కలహ కారణము—నాటిక రచన: రంగనాయకి. ఆర్. సుబ్బయ్యచే వ్యాకరణం 12—05 వి. లక్ష్మి : గానం 12—20 హిందీ పాటం 12—40 కార్మికుల కార్యక్రమం 1—00 చిత్రసీమ 1—20 పాడి—పంట 1—30 వనితావాణి 2—10 ఫార్ ది హెచ్చార్స్. సా. 5—30 ఈ పాట నేర్చుకుందాం 5—45ఎస్. ఎస్.గోపాలకృష్ణన్ : వయొలిన్ 7—15 గ్రామస్థుల రేడియోగోష్ఠి: ప్రత్యుత్తర వేదిక, సస్యరక్షణ! మందులు కల్తీ నివారణ సి. ధర్మారావుతో గోష్ఠి 7—45 ఈనాటి విషయం 8—00 నాటిక 8—30 భారత భారతి 8—45 ఆనాటి సాంఘిక ఆచారాలు—కుటుంబ వృత్తాన్త: ఎ. జయప్రదాదేవి ప్రసంగం 9—45 రాగం, తానం, పల్లవి, (విజయవాడ నుండి).

హైదరాబాదు-బి

ఉ. 6—40 ఈశ్వర అల్లా తేరే నామ్ జగజీత్ కౌర్, ఆశా భోస్లే, మహమ్మద్ రఫీ, యూసఫ్ అజాద్ ఖవాల్ బృందం. 9—05 ఎస్.ఎస్. బాలా ముకుంద్: గానం.

మ. 1—45 వాద్య సంగీత్ 2—00 ఫిల్మీగానే.

రా. 8—25 వాద్యసంగీత్ : పన్నాలాల్, దిలీప్ కుమార్ నటర్జీ, సుజాతా చక్రవర్తి. 9—00 ఎస్. ఎస్. బాలాముకుంద్ : గానం.

యువవాణి

ఉ. 7—05 సావిత్రి : గానం 7—50 రేడియో కళాశాల 8—30 ఖిరత్ కలామే పాక్—గజ్జెల్.

సా. 6—10 రమేష్ కులకర్ణి : తబ్లా 7—05 రంగుల తెర : తెలుగు చైతన్య సమితి సభ్యుల సమర్పణ: చిత్రసీమ, క్రీడాలోకం.

విజయవాడ

ఉ. 6—10 భక్తిరంజని, దేశభక్తిగేయం నారాయణీయం, రామకర్ణామృతం 7—30 లయ విన్యాసం: కొత్రపాటి జనవయ్య :డోలు 7—45 చిత్రతరంగిణి 8—30 కె. వి. రెడ్డి : వయొలిన్.

మ. 11—45 ఉన్నత పాఠశాలకు 12—05 కె. వి. రెడ్డి :వయొలిన్12—40 కార్మికుల కార్యక్రమం 1—00 చిత్రతరంగిణి 1—20 పసిడి పంటలు 1—30 వనితావాణి.

సా. 5—30 సంగీత శిక్షణ (దేశభక్తి గేయం) 5—45 హిందీపాఠం 6—30 యువవాణి 7—15 వంటసీమలు 8—35 వాద్య బృందం 9—45 రాగం, తానం, పల్లవి: చావలి కృష్ణమూర్తి : గానం, ఎస్. సి.హెచ్. కృష్ణమాచార్యులు : వయొలిన్, సి. హెచ్. కృష్ణమూర్తి : మృదంగం.

కడప

ఉ. 7—30 కర్ణాటక సంగీతం : పిక్ చిదమ్బరులానా సాహెబ్ : నాదస్వరం 8—30 చిత్రమంజరి.

మ. 12—05 చిత్రలహరి 1—00 కర్ణాటక సంగీతం : ఎ. ఎస్. మునికృష్ణయ్య, నాదస్వరం.

సా. 5—45 చిత్రమాల 6—25 స్థానిక ప్రకటనలు 6—50 రాయలసీమ ధరలు, వాతావరణం 8—30 కథానికల్లో నవ్యత—డా: ఎమ్. వేణుగోపాలరెడ్డి ప్రసంగం (మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

మద్రాసు-బి

మ. 1—30 తెలుగు కార్యక్రమం—పద్య పఠనం, గానలహరి, లలిత సంగీతం.

బెంగుళూరు

ఉ. 8—20 ఎమ్. బాలమురళీ కృష్ణ : వయోలా.

జ్యోతిషం

హైదరాబాద్‌లో కాద్ధి (గంటలు మాత్రమే! పరంపరాప్రాప్త, ప్రసిద్ధ, జ్యోతిష్యము, తేరళవాస్తు జ్యోతిస్సముద్రికశాస్త్ర పరిశోధనాప్రవీణులు "ప్రొఫెసర్ పోలూరు శర్మ" జ్యాంక్షు : నియో హైదరాబాద్ కోఠి, నాంపల్లి స్టేషన్‌రోడ్.

చిత్రవిచిత్రం

అంగీ పిటుకు సుశీల, బాలు పెద్ద, గోపాలం సంగీతం సమకూర్చారు.

"పుట్టినిల్లుగారి అల్లుడు" చిత్రంలో గిరిజాబాబు, జి. కె. బాబు, హరిబాబు, రాజకొండలరావు, అన్నపూర్ణ, సంగీత, రమాప్రభ, రాధాకుమారి, రాజేంద్ర, సంగీత, ప్రవీణ, సుశీంద్రబాబు సుజాతప్రభలను పోషిస్తున్నారు. విజయశ్రీ ఎస్. లక్ష్మి నిజయబాబు.

నిజయబాబుకు లక్ష్మిలో బాలు భార్యగా కూడా రావాలి.

-శ్రీనివాస్

చిత్రసమీక్ష

శ్రీ రాజేశ్వరీవిలాస్ కాఫీ క్లబ్

చక్రపాణిగారి సంచాలకత్వంలో విజయా పతాకం క్రింద వెలువడే చలన చిత్రాలలో శృతిమించని హాస్యం, సరస శృంగారం, సుమధురమయిన సంగీతం ఉంటాయి. ఆ చిత్రాలలో నేటి సామాజిక పరిస్థితి మీద ఆచారాలమీద చక్కటి సెటైర్ వుంటుంది. ఒక లాంటి నీతివుంటుంది. అందుచే విజయా వారి చిత్రాలు అంటే అటు పండితులూ, ఇటు పామరులకూ ఎంతో ఇష్టం. విజయా పతాకంక్రింద తాజాగా వచ్చిన రంగుల చిత్రం "శ్రీ రాజేశ్వరీ విలాస్ కాఫీ క్లబ్". విజయా సంస్థ ముఖ్యంగా చక్రపాణిగారు సృష్టించిన ఒరవడిలోబడి ప్రేక్షకులను అలరింపజేస్తుంది. ఈ చిత్రాన్ని చక్రపాణిగారి పవిత్ర స్మృతికి అంకితమీయడం ఎంతో సమంజసంగా వుంది.

బి. ఏ. పదివి ఉద్యోగం దొరకక రాజేశ్వరి విలాస్ కాఫీ క్లబ్‌లో ముత్తయ్య దీక్షితులు సేరులో హస్కర్‌గా చేరిన హాత్యాన్ రెడా ముత్తయ్య అని క్రైస్తవ యువకుని కథ ఈ చిత్రం సర్వింగ్ లెలియక రెండో రోజునే పనిని కోల్పోయిన ముత్తయ్య కథ ఏ హోటల్ యజమాని శేషాద్రి కుమార్తె రాజేశ్వరి జాలిపడి తండ్రిని ప్రలిమలాడి తనకు ఇంగ్లీషువచ్చే మాస్టారి ఉద్యోగం యిప్పిస్తుంది రాజేశ్వరి ముత్తయ్యను ప్రేమిస్తుంది. దీనిలో ముత్తయ్యకు పెద్ద సమస్య ఎదురవుతుంది. ఈ సమస్యనుంచి ముత్తయ్య ఎలా బయటపడ్డాడు అనేదే చిత్రంలో వినోద సన్నివేశం.

ముత్తయ్య, ఉరఫ్ ముత్తయ్య దీక్షితులుగా హీరో కృష్ణ ఎంతో 'హాండ్‌సమ్'గా వున్నాడు. అతడి నట జీవితంలో ఈ చిత్రం మరో మైలురాయి అవుతుందనడంలో సందేహం లేదు. రాజేశ్వరిగా జయప్రద తన ముగ్ధమోహన రూపంతో ప్రేక్షకులను అలరింపజేస్తుంది. ఆ అమ్మాయికి చలన చిత్ర రంగంలో మంచి భవిష్యత్తుకు ఈ చిత్రం బాట వేస్తుంది. హోటల్ యజమానిగా జగ్గయ్య విందయిన నటనను ప్రదర్శించారు. వెంకాయమ్మగా జి. వరలక్ష్మి ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది.

పద్మనాభం, అల్లు రామలింగయ్య, రావికొండలరావు, కె. వి. చలం, రమాప్రభ ప్రేక్షకులను గంగలా నవ్విస్తారు. కాంతారావు, గిరిజారాణి, పుష్పకుమారి ప్రభృతులు కూడా ఇందులో నటించారు. పాలగుమ్మి పద్మరాజు గారి సభాషణలు ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తాయి. పెండ్యాల కూర్చిన బాణీలు, పుఖ్యంగా 'నా పేరు బికారి, నా దారి ఎడారి' వంటి పాటలు చిత్రానికి వన్నె తెచ్చాయి. కనులపండువయిన అవుట్‌డోర్ దృశ్యాలు లేనిలోటు చిత్రంలో కొంత కన్పిస్తుంది. చక్రపాణిగారి సంచాలకత్వానికి బాపూ యిచ్చిన సహకారంతో ఆబాల గోపాలాన్ని ఆనందించ జేయగలవిధంగా రూపొందిన "శ్రీ రాజేశ్వరీ విలాస్ కాఫీ క్లబ్"కు నిర్మాతలు వాగిరెడ్డి, చక్రపాణికాగా, పంపిణీదారులు విజయా పిక్చర్స్‌వారు

-వెంకట్రావ్

మోటకట్లలో ఏడుగురికి వెట్టిచాకిరీ నుండి విముక్తి

కడప, ఫిబ్రవరి 23 : కడపజిల్లా మోటకట్ల గ్రామంలో వెట్టిచాకిరీ చేస్తున్న ఏడుగురు కార్మికులకు, గత గురువారం ఆ చాకిరీనుండి విముక్తి కలిగించడమైంది.

కేంద్ర కార్మికమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి యిచ్చిన సమాచారం ఆధారంగా జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎల్. సంజీవరెడ్డి చర్య తీసుకొని ఆ కార్మికులకు విమోచన కలిగించారు. కలెక్టరు ఆ కార్మికులను కేంద్ర మంత్రికి పరిచయం చేశారు.

ఆ కార్మికులు, తాము తమ గ్రామంలోనే పుండదలచామని, గనుక ప్రభుత్వం తమకు పూర్తి రక్షణ, స్వాతంత్ర్యము వుండేట్లు చూడాలని మంత్రి శ్రీ రఘునాథ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

వెట్టి చాకిరీ నుండి విముక్తి పొందిన కార్మికుల స్వతంత్రంగా బ్రతక కలిగేందుకు వీలుగా ప్రత్యామ్నాయపు ఏర్పాట్లు జరుగుతున్నాయని కలెక్టరు కేంద్రమంత్రికి చెప్పారు.

జబల్‌పూర్, ఫిబ్రవరి 23 : విద్యుత్ కొరతను తీర్చుకునేందుకుగాను రాష్ట్రంలో ఒక సూపర్ ధర్మల్ కేంద్రాన్ని స్థాపించాలని తమ ప్రభుత్వం ఆలోచిస్తోందని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎస్. సి. సేథీ నిన్న యిక్కడ చెప్పారు.

వికలాంగులకు జాతీయ అవార్డులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: వికలాంగులకు ఉద్యోగాలిచ్చిన ఆరు ప్రముఖ సంస్థలకు, ఉద్యోగాలు చేస్తున్న వికలాంగులలో అత్యంత సమర్థులైన ఇరవై మందికి రాష్ట్రపతి జాతీయ అవార్డులను ప్రకటించారు.

1970 నుండి ఏటా ఈ అవార్డును ఇవ్వడం జరుగుతున్నది.

జాతీయ అవార్డులకు ఎంపిక చేయబడిన

జనతా ఫ్రంట్‌లో చీలిక లేదు

ముఖ్యమంత్రి ఉద్ఘాటన

అహమదాబాద్, ఫిబ్రవరి 23: జనతా ఫ్రంట్‌లోగాని దాని మద్దతుదారులలోగాని చీలిక లేదని ముఖ్యమంత్రి శ్రీ బాబూభాయ్ పటేల్ నిన్న జరిగిన ఫ్రంట్ కార్యవర్గ సమావేశంలో చెప్పినట్లు శ్రీ బ్రహ్మకుమార్ భట్ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు. ఫ్రంట్ ఇతర నాయకులు, మంత్రులు సహా శ్రీ పటేల్ ప్రకటనను సమర్థించారని చెప్పారు.

కార్యవర్గం సమావేశం సర్దార్ కాంగ్రెస్ భవన్‌లో జరిగింది. రాజకీయ పరిస్థితిని సమీక్షించారు. శ్రీ పటేల్ మాట్లాడుతూ మార్చి 31 వరకు షెడ్యూలు ప్రకారం శాసనసభ సమావేశాలు జరుగగలవని తమ విశ్వాసం వెలిబుచ్చారు.



గిద్దలూరులో ఈ నెల 21న ఆరోగ్యమంత్రి శ్రీ కె. రాజమల్లు సహకార వ్యవసాయ అభివృద్ధి బాంకు భవనానికి శంకుస్థాపన చేశారు. ఆర్థిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి, పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ చెనుమోలు వెంకటరావు ప్రభృతులు చిత్రంలో వున్నారు.

గిద్దలూరుకు త్వరలో పారిశ్రామికవాడ

మార్కాపురం, ఫిబ్రవరి 23: గిద్దలూరులో త్వరలోనే పారిశ్రామిక వాడ నేల కొల్పబడుతుందని, కొంత కాలానికి కాలనీ కూడా నిర్మింపబడుతుందని అర్థిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి చెప్పారు.

గిద్దలూరు దగ్గర సగిలేరు పై రు 1.85 లక్షల ఖర్చుతో నిర్మించిన రోడ్డు వంతెన ప్రారంభోత్సవం జరిపిన సందర్భంగా పబ్లిక్‌వర్క్స్‌శాఖమంత్రి శ్రీ చెనుమోలు వెంకట్రావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఆయన పై విధంగా చెప్పారు.

ఈ రోడ్డు వంతెనకు, మరో రెండు వంతెనలకు రు 3.85 లక్షలు మంజూరు అయింది. మంత్రి శ్రీ చెనుమోలు వెంకట్రావు హరిజన హాస్టలు భవనానికు ప్రారంభోత్సవం జరిపారు. ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కోదాటి రాజమల్లు సహకారవ్యవసాయాభివృద్ధి బాంకు భవనానికి శంకుస్థాపన చేశారు. గిద్దలూరులో పశువుల ఆస్పత్రి, కోళ్ల విక్రయ కేంద్రం భవనానికి ఆర్థిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి శంకుస్థాపన చేశారు.

నిర్మాణం పూర్తి కానున్న 30 పడకల ఆస్పత్రి భవనాన్ని మంత్రులు పరిశీలించారు.

ఏప్రిల్ నుండి ఆస్పత్రి పనిచేసేందుకు వీలుగా ఆస్పత్రి నిర్మాణమును శీఘ్రంగా పూర్తిచేయాలని శ్రీ రంగారెడ్డి, పి. డబ్ల్యు. డి. ఆరోగ్యశాఖల మంత్రులను కోరారు.

నల్లకొండ జిల్లాలో ఈ సారి అస్థిరకాల పైర్లు పోయాయని, గనుక భూమిశిస్తు, వాణిజ్య పంటల శిస్తుల రెమిషన్‌ను మంజూరు చేస్తూ త్వరలో ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ కర్నూలు జిల్లా రైతు సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. రఘురామిరెడ్డి, శ్రీ బి. శేషశయనరెడ్డి, శ్రీ ఎ. వెంగళ రెడ్డి, డోన్ తాలూకా రైతు సమితి అధ్యక్షుడు శ్రీ బి. రాదులింగప్ప, పర్స గ్రామానికి చెందిన శ్రీహెచ్. సి. పిరారెడ్డి, శ్రీ కె. నారాయణరెడ్డి ఒక వినతి పత్రాన్ని రెవెన్యూ బోర్డు ప్రథమసభ్యుడు శ్రీ ఎ. కృష్ణస్వామికి సమర్పించారు.

తక్కావీ రుణాల వసూలును అధికారులు వాయిదా వేయాలని, రాబీపంటలు పెట్టేందుకు రైతులకు ఉధారంగా బు రాలు మంజూరు చేయాలని, కరకట్టలు వేయడం, రోడ్లు వేయడం వంటి సహాయపు పనులను త్వరగా ప్రారంభించి వ్యవసాయ కూలీలకు పనులు కల్పించాలని కూడా వారు కోరారు. కుందూ, తుంగభద్ర ప్రాంతాలలో కరకట్టలు వేయడం అవసరమన్నారు.

వినతి పత్రంలో యిలా తెలియ జేశారు: "కర్నూలు జిల్లాలో గత సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో కురిసిన అధిక వర్షాల వలన అన్ని పైర్లు పోయాయి. ధాన్యం లేక రైతులు చాలా క్లిష్టస్థితిలో వున్నారు. వారి దగ్గర డబ్బుకూడా లేదు. కాని రెవెన్యూ అధికారులు వసూళ్లకు పేదరైతులకు పూనుకుంటున్నారు. ఖరీఫ్, రాబీ, పైర్లన్నీ పోయాయి. నల్లకొండ, డోన్ తాలూకాలలోని ఎర్రనేలల్లో పైర్లన్నీ పోయాయి.

భూమిశిస్తు, బుణాల వసూలును, వాయిదా వేయాలని కోరుతూ పర్స గ్రామానికి చెందిన శ్రీ కె. నారాయణ రెడ్డి, తదితర రైతులు కూడా ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

దోణాచలం తాలూకా రైతుల విజ్ఞప్తి

దోణాచలం, ఫిబ్రవరి 23: దోణాచలం తాలూకాలో అతివృష్టివలన పంటలు బాగా దెబ్బతిన్నందు వలన భూమి శిస్తు వాణిజ్య పంటలపన్ను రద్దుచేయాలని తాలూకారైతులు ఇటీవల ఇక్కడ సమావేశమై ప్రభుత్వాన్ని అర్థిస్తూ తీర్మానించారు. తాము చెల్లించవలసిన బుణాల బకాయిలన్నీ సహాయ కలెక్టరు వాయిదా వేయమని కోరారు.

ఏప్రిల్ 1వ తేదీనుంచి సహాయ కార్యక్రమాలు ప్రారంభించాలని, సన్నకారు రైతుల నుంచి లెవీవసూలు చేయరాదని అర్థించారు. పశువుల గ్రాసం బొత్తిగాలేనందున పశువుల పేట, విత్తనాలు, ఎరువులు కొనుక్కునేందుకు పేలోగా రైతుకు 1000 వెయ్యిరూపాయలు అప్పు ఇప్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ఇటీవల పెంచిన విద్యుత్ చార్జీలను పూర్వస్థాయికి తగ్గించాలని కోరారు. మోటార్లు వెలకొల్పిన నెలలోగా కనెక్షన్‌లు ఇప్పించాలన్నారు.

సమావేశానికి శ్రీ బి. జయరామరెడ్డి అధ్యక్షత వహించారు.

రాజకీయ సన్యాసం: మాక్మిలన్ బాటలు

మద్రాసు, ఫిబ్రవరి 23: ఎవరయినా తమ తరువాత అధికారంలోకి వచ్చేవారిని విమర్శించడంగాని ప్రశంసించడంగాని "అసహ్యమయిన పని" అని మాజీ బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ ఇక్కడ విలేఖరులతో అన్నారు.

బ్రిటన్ లేదా భారత్ గురించిన రాజకీయాలపై వ్యాఖ్యానించడానికి ఆయన నిరాకరించారు. అది తమ పద్ధతి అన్నారు.

"నా హయాం అయిపోయింది. ఇప్పుడు రంగస్థలంనుంచి తప్పుకున్నాను. ఒకసారి ఒక నటుడు రిటైరయాక మళ్లీ రాకూడదు. క్లీ. శి. చర్చిల్ ఇదే పద్ధతి పాటించారు. నేను ఆయన శిష్యుడను" అని చెప్పారు.

ఇదే మార్గాన్ని పాటించమని రాజకీయవేత్తలందరకూ సలహా ఇస్తారా? అని అడగగా ఆ పని చేయవలసింది పత్రికలే అన్నారు. ప్రస్తుతం తాను చరిత్రపై ఒక పుస్తకం వ్రాసుకుంటున్నామన్నారు.

శ్రీ మాక్మిలన్ వయస్సు 70 ఏండ్లు. 12 ఏండ్లక్రితం ఆయన రాజకీయాల నుంచి విరమించుకున్నారు.

గురువాయూరులో విద్యుదాఘాతం: ఆర్గురి మరణం

తిరుచూరు, ఫిబ్రవరి 23 గురువాయూరు శ్రీకృష్ణ దేవాలయం వద్ద ఉత్సవ సందర్భంగా విద్యుదాఘాతంలో 6గురు మరణించారు. మరో ఆర్గురికి గాయాలుతగిలాయి.

దేవాలయం ప్రాంగణంలోఉన్న తటాకంలో విగ్రహానికిఅభిషేకం చేస్తుండగా భక్తులు అక్కడి గుంపులు గుంపులుగా చేరారు. అంతు లేని జనసందోహంతో ప్రవేశం క్రిక్కిరిసి పోయింది. కొందరు విద్యుత్ తీగల మీదనుంచి దుమికి ఆవ్రదేశం చేరుకోవాలని ప్రయత్నించారు. (ఈ తీగలుదేవాలయం ప్రత్యేకఅలంకరణ కోసం వేశారు). ఇలా దుమకడంవల్ల విద్యుత్ ప్రసారం ఉన్న తీగలు తాకి ఆర్గురు అక్కడి కక్కడ మరణించినట్లు తెలుస్తున్నది. మరి ఆర్గురికి గాయాలు తగిలాయి. గాయాలు అయిన వారిని చికిత్సకోసం స్థానిక ఆసుపత్రిలో చేర్చారు.

బాధితుల కుటుంబాలకు జిల్లా కలెక్టర్ రు. 250 లక్షణ సహాయం అందించారు. గురువాయూరు దేవస్థానం కూడా రు 250 మంజూరు చేసింది.

ఎరుకలవారికి వెదుళ్ల సప్లయ్

ప్రభుత్వానికి విజ్ఞప్తి

సాలూరు, ఫిబ్రవరి 23: ఈ జిల్లాలో ఎరుకలవారికి, ఆడవులలోని వెదురుకూపులను నేలంలో యివ్వడం ద్వారానో, లేదా వారి సహకార సంఘాలకు తక్కువ ధరలకయివ్వడం ద్వారానో వెదుళ్ళు సప్లయ్ అయ్యేట్లు ప్రభుత్వం చూడాలని కర్నూలు జిల్లా విముక్త జాతుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వెంకటయ్య ఒక ప్రకటనలో విజ్ఞప్తిచేశారు.

వ్యవసాయకూలీల పిల్లలు ఉన్నతవిద్య అభ్యసించేందుకు వీలుగా వారికికూడా ఉపకార వేతనాలు యివ్వాలని ఆయన కోరారు.

బొగ్గుగని కప్పు కూలి ఒకరి మృతి

ధన్‌బాద్, ఫిబ్రవరి 23: గతశుక్రవారం రాత్రి 32 కిలోమీటర్ల లోని రాంఘార్ దగ్గర బొగ్గుగని కప్పు కూలి బాగం కూలిపోగా ఒక కార్మికుడు చనిపోయినట్లు అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది.

రాష్ట్ర లారీ యజమానుల సంఘ తృతీయ సభలు

స్థానిక గాంధిభవన్‌లో ఈ నెల 24 న సా. 4 గం. లకు రాష్ట్ర లారీ యజమానుల సంఘం మహాసభలు జరుగుతాయి. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అధ్యక్షత వహిస్తారు. రవాణాశాఖమంత్రి శ్రీ జె. చొక్కారావు ప్రారంభిస్తారు. రోడ్లు భవనాలశాఖ మంత్రి శ్రీ చెనుమోలు వెంకట్రావు "సూటూరు (టాన్సు) పోర్టు" ప్రత్యేక సందేశ ఆవిష్కరిస్తారు.

గాంధి జ్ఞానమందిర్ యూత్ కౌన్సిల్ కార్యవర్గం

ఇక్కడి గాంధిజ్ఞానమందిర్ యువజనసంఘం ఆటోం సమావేశమైంది. నగరంలోని ప్రముఖులు యువజన నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు 1976—77 కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నుకోబడ్డారు. అధ్యక్షులు: శ్రీ ఎం. ఎ. ఖాదీర్‌జేగ్, ఉపాధ్యక్షులు: కుమారి ఎన్నని, ప్రధాన కార్యదర్శి: శ్రీ జి. ఎస్. లూకార్, సంయుక్త కార్యదర్శి: కుమారి ప్రభావతి మోజెస్, వైజ్ఞానిక కార్యదర్శి: కుమారి గ్రేస్‌రావు, సాంస్కృతిక కార్యదర్శి: కుమారి గాయత్రి, కార్యక్రమాల కార్యదర్శి: శ్రీ ఎస్. ఎం. జావీద్ క్రీడా కార్యదర్శి: శ్రీ బి. జి. సుదర్శన్. ఎక్స్ ఆఫీషియో సభ్యులు: శ్రీయుతులు తొగ్కాచలపతి, కరిడిబాబు, సత్యనారాయణ గుప్త, సుకేంద్ర లాహిరి. పరిషత్ కార్యదర్శి శాంతమంతి 31 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

జింకు రేకుల అమ్మకం

గుంటూరు జిల్లా పౌరసరఫరాల ఉత్పత్తి శాఖల మరియు కన్జ్యూమర్ సహకార మార్కెటింగుసంఘములు, వంగోలు (ప్రకాశంజిల్లా) వారివద్ద తెల్లజింకు రేకులు (G.P.Sheets) యూ క్రింద నిబంధనలు బడినవి అమ్మకమునకు సిద్ధముగానున్నవి. కొనుగోలు చేయుగోరువారు తమ ధరల కొటేషను సంఘమునకు తే 5.3.76 లోగా పంపగోరడమైనది.

24 గేజి. జి. పి. షీట్లు

సైజు 0.63 × 1000 × 3000 20 మె.టన్.

సైజు 0.63 × 1000 × 2500 24½ మె. టన్.

సంఘము పనివేయు కాలములో సరుకునుచూచుకొనవచ్చును. నలుకు విడుదలకుముందు సరుకు ఖరీదు పూర్తిగాచెల్లించవలెను. ఏ కొటేషనునుగాని, ఆమోదించుటకు, లేక నిరాకరించుటకు సంఘ యాజమాన్యమునకు పూర్తి అధికారము కలదు. ఆమోదించబడిన కొటేషనువారు వారము దినములలోగా ఖరీదు పూర్తిగా చెల్లించి సరుకు డెలివరి తీసికొని వెళ్లవలయును.

(సం.) టి. చక్రారెడ్డి,
తే 17.2.76 చైర్మన్.

నోటీసు

మార్కాపురం మండలం వెంకటరెడ్డిపల్లెగ్రామవాసులు వెంకటచలపతిరావునాయుడు అనేగిడ్డలూరు తాలూకా పంగయ్యగూడెం గ్రామకరణంగా నియమింపబడి అల్లూరు పేర్కొనబడిన స్టాంపులు అనగా నెం. 3628 (రు.3.50), 3629 (రు.1.50), 3630 (రు.100), 3631 (రు.100), 3632 (రు.100), 3633 (రు.100), 3634 (రు.45), 3635 (రు.30), 3636 (రు.20), 3637 (రు.100), 3638 (రు.100), 3639 (రు.100), 3640 (రు. 100), 3641 (రు.9), 3646 (రు.9), 3647 (రు.9), 3648 (రు.8) నిలువగల బ్యాంకుస్టాంపు పేపర్లు సైనవారి సైనమ్మకముతోనంతకములు పెట్టి ఇవ్వనారని, సదరు కరణం పరమేశ్వరరావుగారు మార్కాపురం కోరినట్లు దస్తావేజులు వ్రాయుటకనే మార్కాపురం సదరు స్టాంపులను ఇమ్మని అడిగినను ఇవ్వక యితర గ్రామములకెళ్ళినాడని మార్కాపురంలో నంతకములు చేయబడిన బ్యాంకు స్టాంపు పేపర్లను దుర్వినియోగముచేసే ఉద్దేశ్యముతో ఉన్నట్లు మార్కాపురంలో తెలియవచ్చినదనియు, అట్లు మార్కాపురంలో నంతకములు చేయబడిన బ్యాంకుస్టాంపు పేపర్లనవలసి ఎవరికివి ఇట్టి పాకుల్లో నిద్ధి ఎవరైనా ఇట్టి పాంతకములు వ్రాసినను మార్కాపురంలో బాధింపజాలనవియు, సదరు బ్యాంకుస్టాంపు పేపర్లనురాబట్టు కొనుటకుతగు సివిల్ క్రిమినల్ చర్యలను జరుపుటకు సిద్ధముగా వున్నారని తెలియచేయబడుచున్నది. కె.వి.ఎస్.సత్యనారాయణమూర్తి, తెన్నేటిభాస్కరరావు, అడ్వకేట్లు.

ఏజెంట్లు కావలెను

మాక్సిల్క్ కాటన్, బాష్పెట్లు, బెడ్‌షీట్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. వెంటనే జరకాన్టు చేయుండి.
Liberty Tex, Bbay-mj 636 301

కావలెను

సీతా సేవింగ్స్ ఫర్మ్, గవర్నమెంట్ రిజిస్టర్డ్ నెం. 4673/75, హెచ్. నెం: 10—5—103, గిరిజాబజీపేట, వరంగల్. మా బ్రాంచి ఆఫీసునందు పని చేయుటకు బిల్లు కలెక్టర్లు, లేడీ క్లర్కులు కావలెను. సంప్రదించండి. - ప్రొప్రయిటర్.

అమ్మకము

పోస్ట్ ఆంధ్రలో ఒక సుస్థిరమైన, పుష్కలమైనదిగనడుస్తున్న, మేకుల పరిశ్రమకు మరియు 40 వేల రూపాయలు పెట్టుబడి పెట్టగలవారుమాత్రమే పోస్టు బాక్సు నెం.220 గుంటూరు—2కు వ్రాయవలెను

EDUCATIONAL

రేడియో అండ్ ట్రాన్సిస్టర్ మెకానిజంనేర్పబడును. వివరాలకు 1రూ. ఎం.ఒ. చేయుము.
S.B.T.Training Institute Regd
Peddakapu Lay out, Tirupati.

జ్యోతిషము

శ్రీ బాలాంజనేయ ప్రశ్న

12 నెలల జాతకము రు. 3. ప్రశ్నలు 3, రు. 3వి.పి.పి. వార్షిక అదనము. పూర్తి పేరు, గుమారు వయస్సు జాబు ప్రాసిన తేదీ క్షేమము తెలియ వలెను. గ్రహములకు శాంతి చేయబడును. పోస్ట్ నెం: 21406, డా.ఎం.లక్ష్మణరావు, హనుమాన్ జోతిషాలయము, వల్లూరివారితోట, గుంటూరు—2.

మిషనరీ

అన్ని రకములైన మరియు సైజులలో వర్కుషాపు, ప్రింటింగ్ ప్రెస్, సా మిల్లుల యంత్రములు లభించును. వెంటనే సరఫరా అవ్వబడును. వాయిదాల కొనుగోలు వద్దతి కూడ గలదు. MODI, 28/E, Post Office Street, Madras-1

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

లాలాగూడా వర్కుషాపునందు సైకిల్ స్టాండును 2 యేండ్ల కాలం నడుపుటకు తేదీ 10—3—1976 న మధ్యాహ్నము 1 గంటవరకు యీ క్రింది సంతకముదారునిచే సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరు ఫారములను స్వయముగా యీ క్రింది సంతకముదారు ఆఫీసునుండి తేదీ 10—3—1976 నాడు మధ్యాహ్నము 12 గంటల వరకు పొందవచ్చును. ఇతర వివరములు టెండరు ఫారమునందు లభింపగలవు.

డివిజనల్ సూపరింటెండెంట్(వర్క్స్) సికింద్రాబాదు.

Pub. 503/75-76

ఏర్‌ఫోర్స్‌స్టేషన్, సూర్యలంక

టెండరు నోటీసు

తేదీ 1—4—76 నుండి 31.3.77 వరకుగల కాలమునకు సూర్యాలంక యందుగల ఏర్‌ఫోర్స్ స్టేషన్‌నందు కన్‌సర్వెన్‌సీ సర్వీసులు యేర్పాటు చేయుటకుగాను, కమాండింగ్ ఆఫీసరు, ఏ. ఎస్. స్టేషన్, సూర్యలంక, బాపట్ల పోస్టు, గుంటూరుజిల్లా వారిచేత తేదీ: 20—3—1976 మధ్యాహ్నము 1—30 గంటల వరకు నిర్ణీత ఫారములలో సీలు వేసిన టెండర్లు అర్హులైన కంట్రాక్టర్లనుండి దాఖలు చేయ కోరబడుచున్నవి.

ఇందుకు సంబంధించిన టెండరు ఫారములు మరియు యితర వివరములను పొందగోరువారు వీనిని స్వయముగా లేక పోస్టు ద్వారా పెట్టు ఒకటికి రు. 2... వంతున చెల్లించి సీనియర్ అడ్మిన్‌స్ట్రేటివ్ ఆఫీసరువారి ఆఫీసునుండి తేదీ: 1.3.76 నుండి 6.3.76 వరకు ఉదయము 8గంటల నుండి మధ్యాహ్నము 1 గంట వరకు పని దినములలో యేనాడైనగా పొందవచ్చును. టెండర్లు పెట్టదలచినవారు ఎవరైనను రిజిస్టరు కాని లెడరు అట్టివారు యీ ఆఫీసరువద్ద రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేయవచ్చును. టెండరు బిలువు రు. 30,000 లకు మించినయెడల, ఫస్‌కంటాక్టు చెల్లించు వారి టెండర్లుమాత్రము ఆలోచింపబడును.

davp 682(489)/75

10 నిమిషాలలో 12 పెళ్లిళ్లు: ముస్లిం యువకుల ముందంజ

బెంగుళూరు, ఫిబ్రవరి 23: కట్నాలు లేకుండా పెళ్లి చేసుకునే ముస్లింలు జీవితంలో స్థిరపడటానికి, వారి వ్యాపారంకోసం 'కర్నాటక వివాహసంఘం' పక్కన లేని ఋణాలు మంజూరు చేసే ఒక కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం క్రింద మొత్తం రు. 18 లక్షలు సేకరించి వుంచారు.

కట్నాలు లేకుండా, ఎటువంటి అట్టహాసం కాకుండా పెళ్లిళ్లు జరిపి, కొత్తగా పెళ్లయిన వారికి తక్షణ సహాయం అందించడం ఈ సంఘం ముఖ్యోద్దేశం.

ఇక్కడకు 50 కిలో మీటర్ల దూరంలో వున్న రామానగరంలో మధ్య ఈసంఘం తరపున ఏకకాలంలో 12 వివాహాలు జరిగాయి. ఈ సంఘం ఇంతకు ముందు మరో 18 పెళ్లిళ్లు జరిపింది.

12 వివాహాలూ పది నిమిషాల్లో అయిపోయాయి. సందడులూ వినోదాలూ లేకుండా అతిథులకు ఒక తీపి, ఒక కారం భక్ష్యాలు మాత్రం పంచిపెట్టారు.

మామూలుగా అయితే, ఒక పెళ్లికి రు. 3 వేల నుంచి రు 5 వేల వరకు కట్నం, అంతకు రెట్టింపు పెళ్లి ఖర్చు అవుతుంది. ఈ పెళ్లిళ్ల ఒక్కోదానికి రు. 500మాత్రమే ఖర్చు అయింది. అది కూడా వధూవరులే బట్టలు, బహుమతులకు మాత్రమే.

పెళ్లి కొడుకుల్లో ఇద్దరు ఆటో డ్రైవర్లు, మిగతావాళ్లు ఒక టైలరు, సంఘవర్తకుడు, రాళ్లు కొట్టేవాడు, ఒక కూలీ, ఇద్దరు చేతిబండి లాగేవాళ్లూ.

ఈ సంఘం తరపున సభ్యులు కట్నాలను నిషేధించడానికి ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు.

సామ్యవాద స్థాపనకు కృషి: రఘునాథరెడ్డి

(స్వకీయ విలేఖరి)

కడప, ఫిబ్రవరి 23: సామ్యవాదాన్ని నినాదాల ద్వారాకాని పరగా కొన్ని చట్టాలను చేయడం ద్వారా కాని పాటించలేమని, అన్ని విషయాలు కుల్లంగా తెలుపబడిన, సంఘటితం చేయబడిన తీరులు మరియు కృషి జరపడం ద్వారా మాత్రమే అది సాధ్యమని కేంద్ర కార్మికమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి ఉద్ఘాటించారు.

ఆయన కడపజిల్లా గోపవరం గ్రామంలో వారం రోజులపాటు జరిగిన జాతీయ గ్రామీణ కార్మిక శిక్షణ శిబిరం ముగింపు సందర్భంలో విద్యార్థులు ఉపన్యాసం ఇస్తూ, ఇదేదిగంగా వ్యవసాయ కూలీలకు కనీస్తి కనీసవేతనం రావడానికి దేశం అంతటా ఇటువంటి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయబడతాయని చెప్పారు.

సెయింటులాయి

సెయింటులాయి, ఫిబ్రవరి 23: 60 వేల డాలర్ల కొరకు జరిగిన సెయింట్ లూయి టెన్నిస్ ఫైనల్స్ పోటీలో అర్జెంటీనా ఆటగాడు గిల్లెర్మో విల్లాస్—భారత ఆటగాడు విజయ్ అమృతరాజును 4—6, 6—0, 6—4 స్కోర్‌తో వోడించి చాంపియన్‌షిప్ గెలుచుకొన్నాడు. ఈ పోటీలో విజయ్‌అమృతరాజుకు 7వేలడాలర్లు లభించాయి.

మావో, హువాలతో నిక్సన్ చర్చలు

పెకింగ్, ఫిబ్రవరి 24: అమెరికా మాజీ అధ్యక్షుడు శ్రీ రిచర్డ్ నిక్సన్ నేడిక్కడ చైనా అధ్యక్షులు శ్రీ మావో—సే—టుంగ్‌ను కలుసుకుని చర్చలు జరిపారని చైనా అధికార వర్గాలవారు చెప్పారు.

శ్రీ నిక్సన్ రాజీనామా అనంతరం, లుక్కడి "పీపుల్స్ హాల్"లో నిన్న మొట్టమొదటిసారిగా ప్రసంగిస్తూ, ప్రపంచ శాంతి కోసం అమెరికా, చైనాలు కలిసి పనిచేయాలని, యీ రెండు దేశాలమధ్య సన్నిహిత సంబంధాలు అవసరమని కోరారు.

చైనా అధికారులు శ్రీ నిక్సన్‌ను అమెరికా దేశాధ్యక్షుని చూచినట్లుగానే చూచారు. హాలును ఫ్లడ్‌లైట్లతో, ఎర్ర జెండాలతో అలంకరించారు.

చైనా తాత్కాలిక ప్రధాని శ్రీ హువా కువోఫెంగ్‌తో 2 గంటల 20 నిమిషాలసేపు శ్రీ నిక్సన్ సంప్రతింపులు జరిపారు.

ఉభయ దేశాలకు ఆసక్తికల అంతర్జాతీయ సమస్యలపై లోతు చర్చలు నిన్న జరిగాయని, నేడు కూడా కొనసాగుతాయని చైనా ప్రతినిధి చెప్పారు.

అంతకు ముందు శ్రీ హువా ప్రసంగిస్తూ రష్యా విస్తరణ వైఖరిని విమర్శించారు. ప్రపంచప్రజలు ఆధిపత్యశైలివుంటూ ఐక్యమత్యంతో యుద్ధానికి సిద్ధపడాలని ఆయన హెచ్చరించారు. చైనాలో సాగుతున్న మితవాద వ్యతిరేకోద్యమాన్ని ప్రస్తావించి, యిది 1960 నాటి సాంస్కృతిక విప్లవం కొనసాగింపేనన్నారు.

శ్రీ నిక్సన్ రాక సందర్భంగా "పీపుల్స్ హాల్"లో జరిగిన విందుకు, చైనా ఉపప్రధాని శ్రీ టెంగ్ హాజరు కాలేదు. అమెరికా అధ్యక్షుడు శ్రీ ఫోర్డు చైనా వచ్చినప్పుడు ఆయనకు శ్రీ టెంగ్ ఆతిథ్యమిచ్చారు.

శ్రీనిక్సన్ దంపతులు శ్రీ చౌ—ఎన్—లై భార్యను కలుసుకొని ఆమెతో 55 నిముషాలు గడిపారు.

వాల్ పెయింటింగ్‌లతో విమర్శకులకు గురవుతున్న శ్రీ టెంగ్ రాజకీయ పదవిలోనే వున్నారని చైనా అధికారి ఒకరు చెప్పారు.

జనవరి 15 నుండి శ్రీ టెంగ్‌మును గురించిన విషయాలేమీ తెలియడంలేదు.

రాజధానివార్తలు

సుందరకాండ గాన సప్తాహము

స్థానిక ఆనందనగర్‌కాలనీ కమ్యూనిటీ హాలువద్దగల మైదానంలో ఈ నెల 24 నుంచి 1 వరకు ప్రతిరోజు సా. 6 గం. నుండి 8.30 గం. ల వరకు గాన కోకిల శ్రీ ఎం. ఎస్. రామారావుగారిచే 'సుందరకాండ' గానం జరుగుతుంది.

లోక్‌సభ అధ్యక్షులు బలిరాం భగత్‌కు సన్మానం

లోక్‌సభ అధ్యక్షులు శ్రీ బలిరామ్‌భగత్ గారికి ఈ నెల 24న పగలు 3—30 గం.లకు "జలధ్యేయ" సెక్రటేరియట్‌లోఏర్పడుచున్న ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన వర్గాల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం జరుగుతుంది. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అధ్యక్షత వహిస్తారు. కేంద్ర మంత్రి శ్రీ కె. రఘురామయ్య, రాష్ట్రమంత్రివర్యులు తదితర ప్రముఖులు పాల్గొంటారు.

క్రికెట్ క్రీడాకారులకు సన్మానం

రాష్ట్ర మహిళా విద్యార్థినుల సంఘం ఈ నెల 24 న సా. 5.15 గం. కు స్థానిక గాంధి జ్ఞానమందిర్‌లో న్యూజిలాండ్—దక్షిణమండలం క్రికెట్ క్రీడాకారులకు సన్మానిస్తుంది. సరోజిని నాయుడు వనితా మహావిద్యాలయ, గాంధి జ్ఞానమందిర్ యూత్ కౌన్సిల్ ఆధ్వర్యం వహిస్తారు.

రాష్ట్ర లారీ యజమానుల సంఘ తృతీయ సభలు

స్థానిక గాంధిభవన్‌లో ఈ నెల 24 న సా. 4 గం. లకు రాష్ట్ర లారీ యజమానుల సంఘం మహాసభలు జరుగుతాయి. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అధ్యక్షత వహిస్తారు. రవాణాశాఖమంత్రి శ్రీ జె. చొక్కారావు ప్రారంభిస్తారు. రోడ్లు భవనాలశాఖ మంత్రి శ్రీ చెనుమోలు వెంకట్రావు "సూటూరు (టాన్సు) పోర్టు" ప్రత్యేక సందేశ ఆవిష్కరిస్తారు.

గాంధి జ్ఞానమందిర్ యూత్ కౌన్సిల్ కార్యవర్గం

ఇక్కడి గాంధిజ్ఞానమందిర్ యువజనసంఘం ఆటోం సమావేశమైంది. నగరంలోని ప్రముఖులు యువజన నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు 1976—77 కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నుకోబడ్డారు. అధ్యక్షులు: శ్రీ ఎం. ఎ. ఖాదీర్‌జేగ్, ఉపాధ్యక్షులు: కుమారి ఎన్నని, ప్రధాన కార్యదర్శి: శ్రీ జి. ఎస్. లూకార్, సంయుక్త కార్యదర్శి: కుమారి ప్రభావతి మోజెస్, వైజ్ఞానిక కార్యదర్శి: కుమారి గ్రేస్‌రావు, సాంస్కృతిక కార్యదర్శి: కుమారి గాయత్రి, కార్యక్రమాల కార్యదర్శి: శ్రీ ఎస్. ఎం. జావీద్ క్రీడా కార్యదర్శి: శ్రీ బి. జి. సుదర్శన్. ఎక్స్ ఆఫీషియో సభ్యులు: శ్రీయుతులు తొగ్కాచలపతి, కరిడిబాబు, సత్యనారాయణ గుప్త, సుకేంద్ర లాహిరి. పరిషత్ కార్యదర్శి శాంతమంతి 31 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

శ్రీ చొక్కారావు ప్రయాణానికి అంతరాయం

కృష్ణాజిల్లా, ఫిబ్రవరి 23: ఇక్కడినుండి హైదరాబాదువిమానంలో ఢిల్లీ వెళ్లే విమానం ఈ ఉదయం బయలుదేరుతుండగా, ఇంజనులో లోపమున్నట్లు తెలిసి దానిని యిక్కడే ఆపివేశారు.

ఈ కారణంగా యిక్కడి నుంచి ఢిల్లీకి బయలుదేరిన కేంద్రమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి, హైదరాబాద్ వెళ్లవలసిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయమంత్రి శ్రీ చొక్కారావు అక్కడే ఆగిపోవలసి వచ్చింది.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు:

శ్రీ రాజేశ్వరి విలాస్ కాఫీ క్లబ్ — శాంతి, మీరా, శోభన, ప్రశాంత్
వజ్రాల దొంగ — కమల్
ఇద్దరూ ఇద్దరే — వెంకటేశ, అంజలి
యవ్వనం కాటేసింది — ప్రభాత్, పారడైజ్
కర్ణ — అలంకార్
పిచ్చి మారాజు — సుదర్శన్—70
ముత్యాల ముగ్గు — నోబుల్, అమర్
శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం — రీగల్
వీరాభిమన్యు — దీపక్, చిత్రాలి
స్వర్గం—నరకం — సంగం
పాడి పంటలు — సుదర్శన్—35, రాజేశ్వర్
సొగ్గాడు — బసంత్, సెలెక్ట్
ప్రేమనగర్ — అప్సర
కేడులవాడ భీమవరి — జగత్
దేవుడు చేసిన మనుషులు — బాలాజీ
ఎదురులేని మనిషి — సాగర్

హిందీ:

చోటీ సీ బాత్ — జమున్, టివోలి
ఫ్రీ లవ్ — లత, స్కైలైన్, అశోక
నటరాజు
జక్కీ — శేషమహల్
జగు — సత్య
వారిస్ — అల్కా
పి. ఐ. డి — అజంతా
ఫరార్ — రహత్
హాలాకు — సుధ
దో టాగ్ — అశోక్
దిల్ దియా దర్ద్ లియా — పారస్
27 డవున్ — శామ్
వారంట్ — నవరంగ్
గీత్ గాతా చల్ — రామకృష్ణ—35
షోలే — రామకృష్ణ—70, మనోహర్
సలాఖేన్ — విక్రాంతి
ఉల్‌జన్ — దిల్‌షాద్
నాటక్ — రాయల్, మినర్వా
షరాఫత్ — డ్రీ

క్రిముల బెడదనుండి పేరుశనగమొక్క తప్పించుకోవాలంటే శక్తివంతమైన బాయర్ క్రిమిసంహారక మందులు వాడటం తప్పనిసరి -



పేరుశనగపైరు సంరక్షణ కోసం ఎన్నో ఏళ్ళుగా బాయర్ వారి క్రిమిసంహారక మందులను ప్రజలంగా వాడుతున్నారు. మీరు కూడా వాటినే వాడాలి.

పీల్చే క్రిముల నుంచి దీర్ఘకాల సంరక్షణ కోసం
మెటాసిస్టాక్స్ (Metasystox®)
పైరును తినేసే, నమిలేసే క్రిముల కోసం
ఫోలిడాల్ డస్ట్ (FOLIDOL® DUST)
లేదా
మెటాసిడ్ (Metacid® 50)
లేదా
లెబేసిడ్ (Lebaycid® 1000)

పేరుశనగకు పట్టే క్రిముల బారి నుంచి రక్షించే అమోఘమైన మందులు యివి. ఈ మందులమీద వాడి మీ పేరుశనగ పైరును సంరక్షించుకోండి.

ఈ క్రిమిసంహారక మందులను, ప్రతి ప్యాకోనూ యివ్వబడే, వాడు విధానముల పత్రికను చదివి, దాని ప్రకారం జాగ్రత్తగా వాడండి.

వివరాల కోసం మీ దగ్గరలోనున్న డీలర్‌ను కలుసుకోండి.

నాణ్యతగల బాయర్
క్రిమిసంహారక మందులు
క్రిములను నిరోధిస్తాయి
పైరును సంరక్షిస్తాయి

బాయర్/ఎస్/202 (765)

ప్రొద్దుటూరు ఎస్. సి. ఎస్. ఆర్. ప్రభుత్వ కాలేజి విద్యార్థులు ఇటీవల అన్నవరం నుంచి మచిలీపట్నానికి 2 కి. మీ. దూరం రోడ్డు వేశారు. ఈ పనిలో అన్నవరం యువకులు కూడా కొందరు పాల్గొన్నారు.

మైదుకూరుసహకారస్టోర్సుకు కలక్టరు ప్రారంభోత్సవం

(స్వ కీ య వి లే ఖ)

కడప, ఫిబ్రవరి 22: ప్రొద్దుటూరు సహకార కేంద్రస్టోరు శాఖ ఒకదానిని కలక్టరు శ్రీ పి. ఎల్. సంజీవరెడ్డి ఇటీవల మైదుకూరులో ప్రారంభించారు. నాణ్యమైన నిత్యావసరసరుకులను చౌకగా ప్రజలకు, ముఖ్యంగా పేదలకు సరఫరా చేయడానికి ఇలాంటి సంస్థలు ప్రయోజనకరంకాగలవని ఈసందర్భంగా ప్రసంగిస్తూ ఆయన అన్నారు. అంతేగాక ధరలను అదుపుచేయడంలో ఈ స్టోర్సు ప్రముఖ పాత్ర వహించగలదనిచెప్పారు. మైదుకూరు మున్సిపల్ గ్రామీణ ప్రజలకు ప్రయోజనకరంగా దీనిని విస్తరించే ఆలోచన కూడా ఉంది.

పారిశ్రామికాభివృద్ధికి మైదుకూరుకు గల అవకాశాలను ప్రస్తావించి, అక్కడిపాల శీతలీకరణ కేంద్రాన్ని రోజూ 20 వేలలీటర్ల పాలు నిల్వచేసే విధంగా అభివృద్ధి పరుస్తారని, భారత ఆహార సంస్థ అధునాతన బియ్యం మిల్లు నెలకొల్పే ఆలోచనకలదని, ఇప్పటి పప్పు స్టాండును అభివృద్ధి చేయాలనిరోడ్డు రవాణా సంస్థతలపెట్టిందని కలక్టరు అన్నారు.

సభకు శాసనసభ్యుడు శ్రీ ఎస్. పి. నాగిరెడ్డి అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ కీ. శే. కాకాని వెంకటరత్నం, కీ. శే. ఎ. సి. సుబ్బారెడ్డి చెన్నూరు వద్ద పాలశీతలీకరణ కేంద్రం, చక్కెర కర్మాగారం ప్రారంభించడానికి చేసిన కృషిని వివరించారు. ప్రాంతీయ సహకార అధికారి శ్రీ ఆర్. కృష్ణయ్య వందన సమర్పణ చేశారు.

క్రమశిక్షణ అవశ్యకత

అన్నవరంగ్రామంలో ప్రొద్దుటూరు ఎస్. సి. ఎస్. ఆర్. ప్రభుత్వ కళాశాల విద్యార్థుల జాతీయ సేవాపథకం క్రింద నిర్వహించిన శిబిరం ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ క్రమశిక్షణ, నిమగ్నతల అవసరాన్ని కలక్టరు వక్కాణించారు. అన్నవరం నుంచి మాచనపల్లి వరకు 2 కిలోమీటర్ల రోడ్డు నిర్మించిన విద్యార్థుల సేవలు కొనియాడారు. స్వయం సహాయంతో ఏలాంటి పనులు సాధించవచ్చో విద్యార్థులను చూచి నేర్చుకోమని గ్రామీణులను కోరారు.

సభకు కళాశాల ప్రిన్సిపాల శ్రీ ఎం. సోమేశ్వర రావు అధ్యక్షత వహించారు. శిబిరకార్యనిర్వహణాధికారి శ్రీ సి. హెచ్. ఆదమ్ నివేదిక సమర్పించారు. శిబిరం వలంటీరు శ్రీ ఈశ్వరయ్య వందన సమర్పణ చేశారు.

వ్యవసాయ సాంకేతికులకు సలహా

గ్రామీణ ప్రాంతాలలో రైతులోకానికి అవసరమైన సాంకేతిక సేవలను అందించి దేశానికి సేవచేయవలసిందిగా ప్రొద్దుటూరు పాలిటెక్నిక్‌లో శిక్షణ పొందిన వ్యవసాయ సాంకేతికులకు కలక్టరు సలహా ఇచ్చారు.

రు. 16 వేల ఖర్చుతో జిల్లాలో ఇలాంటి శిక్షణ ఏర్పాటు చేయడం ఇదే ప్రథమం అన్నారు. జమ్మలమడుగు డివిజన్‌లోనివారికే ఈ కోర్సులో ప్రవేశం పరిమితమని తరువాత కడప రాజంపేట డివిజన్ల వారికి కూడా ఈసౌకర్యం విస్తరిస్తారని చెప్పారు.

గ్రామీణప్రాంతాలలో స్వయం ఉపాధి కల్పనను ప్రోత్సహించడానికి కోర్సు ప్రారంభించారన్నారు. శిక్షణకు వచ్చినవారికి స్టైకిళ్ళు కొనుక్కొనేందుకు అప్పులు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. మూడు నెలలు ఇక్కడ శిక్షణ పొందినవారికి ఒక్కొక్కరికీ నెలకు రు. 75 ఉపకారవేతనం ఇచ్చారు. రు. 200 విలువగల పనిముట్లు బహూకరించారు. వారికి సర్టిఫికెట్లను కలక్టరు అందచేశారు.

పశువుల వైద్యశాల

మాచనపల్లిలో గ్రామీణులు రు. 20 వేల ఖర్చుతో నిర్మించిన పశువుల వైద్యశాలకు కలక్టరు శ్రీ పి. ఎల్. సంజీవరెడ్డి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

పాటశాలకు పక్కా భవనం నిర్మించేందుకు రైతులు విరాళాలు పోగు చేసి ముందుకు వస్తే అందులో సగం సొమ్ము గ్రాంటుగా ఇవ్వగలమని ఆయన హామీ ఇచ్చారు. పారిజనులు నివసించే వీధికి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి మంచినీటి బావిని బాగు చేయిస్తామని చెప్పారు. వ్యవసాయంతోపాటు పాడిపశువులను పెంచి ఆదాయం పెంచుకోమని రైతులకు సలహా ఇచ్చారు.

కొంకణి భాష గుర్తింపు: సాహిత్య పరిషత్ విజ్ఞప్తి

మంగుళూరు, ఫిబ్రవరి 23: కొంకణి భాషకు భారత రాజ్యాంగంలో ఉచిత స్థానం ఇచ్చి, దానిని సంపూర్ణమైన భాషగా గుర్తించాలని ప్రభుత్వానికి పదకొండవ అఖిలభారత కొంకణి సాహిత్య పరిషత్ విజ్ఞప్తిచేస్తూ తీర్మానించింది.

ఈ భాష దేశంలో 15 లక్షల మంది ఉపయోగిస్తున్నారని, 16వ శతాబ్దంనుండి సాహిత్య రంగంలో ఈ భాషసేవ అపారమైనదని, సాహిత్య అకాడెమి 'జీవ భాష'గా కొంకణి భాషను పేర్కొనడం జరిగిందని, కేంద్రప్రభుత్వం వెంటనే ఈ భాష అవున్నత్యాన్ని గుర్తించి తగిన స్థానం కల్పించాలని ఈ సదస్సు భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

హిందూపురం రోటరీక్లబ్ సమావేశం

హిందూపురం, ఫిబ్రవరి 23 : స్థానిక రోటరీ క్లబ్ కొత్త సభ్యులను చేర్చుకునే సభ క్లబ్ అధ్యక్షుడు శ్రీ దాసా వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఇటీవల జరిగింది.

స్థానిక యస్. డి. బి. ఎస్. కళాశాల కామర్సుశాఖాధిపతి శ్రీ ఎ. యస్. రాజారావు, జె. రామచంద్రరావు, డి. నారాయణస్వామి, టి. పి. మహదేవన్, ఆర్. బి. అశ్వర్థనారాయణ, డా. టి. సత్యనారాయణరావు, కె. కె. రత్నయ్య, డా. గురురాజారావు క్లబ్ సభ్యత్వం స్వీకరించారు.

నూతన సభ్యుల తరఫున హాట్లాడుతూ, క్లబ్ తలపెట్టిన ప్రజోపయోగ కార్యాలలో తమ చేయూత నివ్వగలదని శ్రీయుతులు రాజారావు, డి. నారాయణస్వామి హామీ ఇచ్చారు. పట్టణంలో బాలగ్రంథాలయం, కమ్యూనిటీహాలు ఏర్పాటు చేయడం తమ ధ్యేయమని, పురపాలక సంఘం ప్రాంతంలో మానాల రాకపోకల రద్దీలేనిచోట ఈ ప్రజోపయోగకార్యాలకు స్థలం కేటాయించమని సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సబ్ కలెక్టరు కుమారి గాయత్రీ రామచంద్రపు అర్థించారు. తమ శక్తికొలది సహాయపడగలమని ఆమె హామీ ఇచ్చారు.

క్లబ్ మాజీ అధ్యక్షుడు శ్రీ బి. సేతురావు నూతన సభ్యులను అభినందించారు. 1976—77 కు క్లబ్ సహకార్యదర్శిగా ఎన్నికయిన శ్రీ రఘునందన్‌గుప్త వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

"మేధావినిగాను" శ్రీమతి గాంధి వ్యాఖ్య

బొంబాయి, ఫిబ్రవరి 22: "నేను పండితురాలనూగాను, మేధావినీగాను" అంటూ శ్రీమతి ఇందిరాగాంధి చిరునవ్వులో నేడిక్కడ మేధావులు, శాస్త్రవేత్తలు, విద్యావేత్తల సమావేశంలో తమ ప్రసంగం ప్రారంభించారు.

"జీవితాన్ని అనుభవిస్తూ, జీవితంలోని ఘోర సత్యాలను, పాఠాలను నేర్చుకున్నాను. కష్టపడి పైకి వచ్చిన ఒక వ్యక్తిని" అనగానే సభికులు దీర్ఘ హర్షధ్వనాలు గావించారు.

షణ్ముగానంద హాలులో క్రమ శిక్షణాయుత ప్రజాస్వామ్యంపై "సదస్సు"ను ఏర్పాటు చేసినవారు వేదికపై ఆమెకోసం వుంచిన సింహాసనంవంటి కుర్చీని ప్రస్తావిస్తూ, చాలా ప్రజాస్వామ్య విహితమయిన పీఠంపై తాము ఆసీనులమైవున్నామని చెప్పారు.

ఆమె కిరుప్రక్కల అటువంటి కుర్చీలలో ముఖ్యమంత్రి శ్రీ ఎస్. బి. చవన్, పి. సి. సి. అధ్యక్షులు శ్రీ రజని పటేల్ కూర్చున్నారు. అయితే అవి రెండూ ఆమెకు వేసిన కుర్చీకంటె కొద్దిగా చిన్నవి.

పరకట్న దురాచారాన్ని నిర్మూలించాలి

పరకట్న దురాచారాన్ని నిర్మూలించడానికి దేశంలోని మహిళాసంస్థలన్నీ పాటుపడాలని శ్రీమతి గాంధి బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ మహిళావిభాగం ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ ఉద్బోధించారు.

ఇది చాలా హీనమైన వ్యవస్థ అని, స్త్రీలు సమాజానికి భారం అని భావించడం చాలా తప్పని ప్రధాని ఈ సభలో అన్నారు.

అంతర్జాతీయ మహిళా సంవత్సరంవల్ల గ్రామాలలోని మహిళలకు జరిగిన మేలు ఎంత అనే దానిమీదే ఆ కార్యక్రమం విజయం ఆధారపడివున్నదని శ్రీమతి గాంధి అన్నారు. స్త్రీపురుషులు సమానంగా పరిగణింపబడితే తప్ప పురుషులుగానీ, దేశంగానీ పురోగమించడం సాధ్యంకాదని ఆమె అన్నారు. ఈ సమానత్వభావాన్ని స్త్రీ పురుషులలో చిన్నప్పటినుంచే కలిగించాలని, పురుషులు చేసే పనులను స్త్రీలు చేయలేరనుకోవడం సరికాదని అన్నారు. ఆధునిక సాంకేతిక విజ్ఞానంలో దేశం ఎంతో పురోగమించిన ఈ దశలో అటువంటి ఆలోచనలకు తావులేదన్నారు. అయినా భారత స్త్రీలు సమానత్వం కోసం పురుషులతో పోరాటాన్ని సాగించడంలేదని, సహకారంతోనే వారిది సాధించుకోగలరని శ్రీమతి గాంధి చెప్పారు.

అనంతపురంలో కొత్త హోటల్

అనంతపురం, ఫిబ్రవరి 22: ఈ పట్టణంలో అధునాతన సౌకర్యాలతో బాలాజీ ఎస్టేట్సు వారు నిర్మించిన "హోటల్ సప్తగిరి" కలక్టరు సతి శ్రీమతి కుదా చక్రవర్తి ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు. సభకు కలక్టరు శ్రీ కె. చక్రవర్తి అధ్యక్షత వహించారు

సభారంభంలో శ్రీ పి. గోవిందరెడ్డి స్వాగతం పలికారు. శ్రీ జి. పుల్లయ్య కట్టడపు పనివారికి బహుమతులు పంచారు. శ్రీ పి. లక్ష్మీనారాయణరెడ్డి వందనసమర్పణ చేసారు (స్వ. వి.)

The Greatest Event in the Indian Film History!
"THE EXIETMENT BEGINS"

డూన్స్ మూవీస్‌వారి
"ప్రేమే నేరమా?"
సురేందర్, జగదీష్
నిర్మాత, దర్శకుడు : S. V. S. గురునాథ్
డూన్స్ మూవీస్, 62-D. సరోజినిదేవీరోడ్
పికింగ్రాబాద్—3.

హైదరాబాద్ టెలిఫోన్స్

ప్రస్తుతము సికిందరాబాద్ వద్దనున్న టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి భవనము నందు పనిచేయుచున్న ట్రంక్ సరిగ్గు స్పెషల్ సర్వీసెస్ ఎక్స్‌ఛేంజిలు సైఫాబాద్ వద్ద గల టెలిఫోన్ భవనమునకు కన్వేమీ చూర్చబడుచున్నవి.

ప్రస్తుతము ఈ మార్పునకు సంబంధించిన పనులు చురుకుగా సాగుతున్నవి. మరియు ఇంకా పక్షము రోజుల వరకు కొనసాగగలవు. ఈ మార్పుదల పూర్తి అగువరకు రెండు భవనములయందును పని జరుగుట వలన వివిధ సర్వీసులయందు కొంత ఆలస్యము జరుగుటకు అవకాశం యేర్పడగలదు. ఇందువల్ల టెలిఫోన్ చందాదారులకు కొంత అసౌకర్యము కలుగగలదు.

కాబట్టి, చందాదారులు మాతో సహకరింపవలసినదిగా కోరబడుచున్నారు.

ఉచితం

టర్కిష్ బాత్ సోప్

సింథాల్ టాయ్‌లెట్ పౌడరు తోపాటు

ఇప్పుడే సింథాల్ టాయ్‌లెట్ పౌడరు కొనండి. ఉచిత టర్కిష్ బాత్ లక్జరీ సోప్ పొందండి. ఈ ప్రత్యేక సదుపాయాన్ని జారవిడుచుకొనవద్దు.

ఉచితం టర్కిష్ బాత్ (50 గ్రా.) లక్జరీ సోప్ సింథాల్ టాయ్‌లెట్ పౌడరతో (100 గ్రా.)

ఉచితం టర్కిష్ బాత్ (85 గ్రా.) లక్జరీ సోప్ సింథాల్ టాయ్‌లెట్ పౌడరతో (392 గ్రా.)

త్వరపడండి! ఈ సదుపాయం కేవలం సరుకు వున్నంత వరకు మాత్రమే.

Interpub/CTP/1/76 TL





మీ పంప్ సెట్‌కు కావలసినంత రక్షణ లభిస్తోందా ?

లేకపోతే మోటారు కాలిపోవచ్చును. తడవాక దానిని రీవైండ్ చేయడానికి ఎక్కువ ఖర్చు అవుతుంది. అంతే కాక, మీ పొలములో నీటి సరఫరా ఆగిపోతుంది. ఒక నమ్మకమైన స్టార్టర్ కొనుటయే మీ పంప్ సెట్‌కు పూర్తి రక్షణ యిచ్చుటకు మంచి మార్గము. అందుకు ఒక ఎల్‌టి-ఎల్‌టి స్టార్టర్ కొనండి. ఇది తిన్నగా లైను మీద పనిచేసే ఎమ్‌కె I రకములో మరియు స్టార్-డెల్టా రకములో లభిస్తుంది.

ఓవర్‌లోడింగ్ జరిగినా, లేక కరెంట్ యొక్క వోల్టేజ్ తగ్గినా, యీ స్టార్టర్లు వెంటనే ట్రిప్ అయి కరెంటును ఆపి మోటారు కాలిపోకుండా రక్షణ యిస్తుందని మీరు నిశ్చయంగా నమ్మవచ్చును. కనుక, ఎల్‌టి-ఎల్‌టి స్టార్టర్‌తో మీ పంప్ సెట్‌కు పూర్తి రక్షణ ఇవ్వండి. తిన్నగా లైను మీద పనిచేసే ఎమ్‌కె I స్టార్టర్లు 7.5 హెచ్.పి. వరకు గల మోటార్లకు తగినవి లభిస్తాయి. ఎమ్‌కె I స్టార్-డెల్టా స్టార్టర్లు 15 హెచ్.పి. వరకు గల మోటార్లకు తగినవి లభిస్తాయి. ఎమ్ ఎ I స్టార్-డెల్టా స్టార్టర్లు 7.5 హెచ్. పి. వరకు గల మోటార్లకు సరిపోయేవి ఉన్నాయి.

స్విచ్‌గేర్ సెక్షన్
లార్సెన్ & టూబ్రో లిమిటెడ్
పోస్టు బాక్స్ 304, బొంబాయి-400 001. పోస్టు బాక్స్ 619, కలకత్తా 700 071. పోస్టు బాక్స్ 6223, న్యూ ఢిల్లీ 110 015. పోస్టు బ్యాగ్ 5247, మద్రాసు 600 002.

SWT 719 R TL

అథరైజుడు స్టాకిస్టులు :— విజయవాడ : కిరీ & రావు., అనంతపూరు : శ్రీ రామా మోటార్ & జనరల్ స్టోర్స్., చిట్యాల : వెంకటేశ్వర ఎలెక్ట్రికల్ స్టోర్స్., కాకినాడ : ప్రవీణ టెక్నో ఎంటర్‌ప్రైజెస్., నెల్లూరు: జి.రామకృష్ణయ్య&కంపెనీ. విజాగాపాట్నం : జనతా మిల్ స్టోర్స్., సికింద్రాబాద్ : యునైటెడ్ అగ్రో ఇంజినీరింగ్ (ప్రయివేట్) లిమిటెడ్., విశాఖపట్నం : రేడియో & ఎలెక్ట్రికల్స్.

పేరు గొప్పది పని గొప్పది



మీ గ్యారంటి

ది జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కలకత్తా. భువనేశ్వర్, పాట్నా, కాన్పూరు, న్యూ ఢిల్లి, జైపూరు, చండిఘర్, మద్రాసు, బెంగుళూరు, కోయంబత్తూరు, సికింద్రాబాద్, ఎర్నాకులం, బొంబాయి, అహ్మదాబాద్, నాగపూరు, జబల్‌పూరు.

10/75 TEL R

TRADE MARK ©GEC PERMITTED USER—THE GENERAL ELECTRIC COMPANY OF INDIA LIMITED

డీలర్లు : శ్రీ కుసుమ హరనాథ్ ఇంజనీరింగ్ కంపెనీ, మెయిన్ రోడ్, శ్రీకాకుళం. • రామకృష్ణ ఇంజనీరింగ్ కంపెనీ, మెయిన్ రోడ్, శ్రీకాకుళం. • యస్ ఇంజనీరింగ్ కంపెనీ, డాబా గార్డెన్స్, విజయనగరం. • శ్రీ కుసుమ హరనాథ్ ఇంజనీరింగ్ కంపెనీ, మెయిన్ రోడ్, విజయనగరం. • యస్ ఇంజనీరింగ్ కంపెనీ, ట్రంక్ రోడ్, అనకాపల్లి. నలన్ రాజా రావు, కుంభం చవుల్‌ట్రీ వీధి, రాజమండ్రి. • వేణుగోపాల్ ఇంజనీరింగ్ కంపెనీ, నాగురావు బుచ్చబ్బాయ్ చవుల్‌ట్రీ ఎదురుగా. రాజమండ్రి—1. • వేణుగోపాల్ ఇంజనీరింగ్ కంపెనీ, స్టేషన్ రోడ్, నిడదవోలు. • భారత్ ఇంజనీరింగ్ కంపెనీ, కాన్వెంట్‌వీధి, విజయవాడ. • అక్కి ఇంజనీరింగ్ కంపెనీ, కాన్వెంట్ వీధి, విజయవాడ—1. • పి. శివరామయ్య అండ్ సన్స్, కాన్వెంట్ వీధి, విజయవాడ—1. • సుందరరాజులు అండ్ కంపెనీ, గాంధినగర్, నెల్లూరు. • విజయ ఇంజనీరింగ్ కంపెనీ, ఉయ్యాల కాలువ వీధి, నెల్లూరు. • లక్ష్మీరంగ అండ్ కంపెనీ, బస్సుస్టాండుదగ్గర, గుంటకల్లు. • శ్రీ కుసుమ హరనాథ్ ఇంజనీరింగ్ కంపెనీ, బస్‌స్టాండు దగ్గర, కర్నూలు. • గిరిజసుధ ఎలెక్ట్రికల్స్, రాజపేట వీధి, ప్రొద్దుటూరు. • పాలమూర్ అగ్రికల్చరల్ అండ్ ఎక్విప్‌మెంట్ కంపెనీ, బస్‌స్టాండ్ దగ్గర, మహబూబ్‌నగర్. • యస్ ఇంజనీరింగ్ కంపెనీ, 138, రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్—3. • శ్రీ సత్యనారాయణస్వామి ఎలెక్ట్రికల్స్ అండ్ ఇంజనీరింగ్ కంపెనీ, రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్. • బాలాజీ అగ్రికల్చరల్ ఏజెన్సీస్, మహాత్మా గాంధి రోడ్, సికిందరాబాద్. • ఉప్పల శ్రీశైలం, మసీదు రోడ్, సూర్యాపేట. • సరస్వతి ఫెర్టిలైజర్స్, వోర్క్స్ ఔట్ బజార్, జనగామ. • వలపట్ల, కొండయ్య అండ్ కంపెనీ, ఒస్మాన్‌గంజ్, కరీంనగర్. • వేణి సెట్టి ఇంజనీరింగ్ కంపెనీ, మెయిన్ రోడ్, సిద్దిపేట, కామారెడ్డి. • వెంకటరమణ ఇంజనీరింగ్ కంపెనీ, సిద్దిపేట రోడ్, కామారెడ్డి. • ఇందూర్ ఎలెక్ట్రికల్ ట్రేడింగ్ కంపెనీ, దేవి రోడ్, నిజామాబాద్. • ఎస్. ఆర్. మిల్ స్టోర్స్, గౌడవుడ్ రోడ్, నిజామాబాద్. • రాఘవేంద్ర ఏజెన్సీస్, విట్టల్ బిల్డింగ్స్, హిందూపూర్. • రాఘవ ఆటో ఎలెక్ట్రికల్స్, పోలీసు హాస్పిటల్ ఎదురుగా. హోర్స్ టవుర్, అనంతపూర్.